
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 25, మార్చి 2023 | 16 పేజీలు



## రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 51

సహర్
ఉ॥ 05 : 26



## మోడీ నియంతృత్వానికి పరాకాష్ట

**బిజెపి అసలు రూపం బట్టబయలు**

**దేశంలో చీకటి రోజులు అలుముకున్నాయి**

**అణచివేత కేంద్రం ఎంచుకున్న మార్గం**

**విపక్షాల అణచివేతకే ఈడీ, ఐటి, సీబీఐలు**

**బిజెపి దుర్మార్గాలకు చరమగీతం పాడతారు**

**రాహుల్ అనర్హత వేటుపై స్పందించిన మంత్రి జగదీష్‌రెడ్డి**

ప్రభాతవార్త, నల్లగొండ
కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు మోదీ నియంతృత్వానికి పరాకాష్ట అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అభి వర్ణించారు. దీంతో మోదీ అసలు స్వరూపం బట్టబయలు అయ్యిం దని ఆయన విరుచు కుపడ్డారు. ఈ మేరకు 2లో...

# ఫీల్డ్ అసిస్టెంట్‌ల పోస్టుల భర్తీ..

# ఎన్నడో..?



**జిల్లాలో కొత్త గ్రామపంచాయతీల్లో 152 ఖాళీలు**

**ముమ్మరంగా సాగుతున్న పనులు**

**కొరవడిన పర్యవేక్షణ**

**నడిగూడెం, ప్రభాతవార్త :** గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌ల పోస్టులు ఖాళీగా ఉండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2018లో ప్రభుత్వం కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. ఆయా పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌లను నేటికీ నియమించలేదు. అయితే పాత గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కొత్త గ్రామపంచాయతీలలో అదనపు బాధ్యతలను అప్పగించారు. వారే ఉపాధి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ఏ నిబంధనల ప్రకారం ఒక్కొక్క గ్రామపంచాయతీ ఒక ఫీల్డ్ అసిస్టెంట్ ఉండాలి. కానీ అన్ని గ్రామపంచాయతీలకు లేరు. 2 లో..




వివరాలు 2 లో..

# ఎదురు చూపులు ఇంకెన్నాళ్లు

**-రెవెన్యూ కార్యాలయంలో మూలుగుతున్న దస్త్రాలు**

**-అన్నదాతలకు తప్పని తిప్పలు**

గుండాల ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద రైతులను అక్కున చేర్చుకోవడానికి రైతులనుంచి సాదాబైనామాలో సేకరించిన దరఖాస్తులు తహసిల్దార్ కార్యాలయంలోనే మూలుగుతు న్నాయి. నిలువ నీడ లేని నిరుపేద రైతులు తెల్లకాగితాలపై దశాబ్ధకాలం కింద కొనుగోలు చేసి పట్టాల మార్పిడి కోసం నిరీక్షించిన లబ్ధిదారులకు ఉపశమనం కల్పిస్తూ సాదా బైనామాలకు శ్రీకారం చుట్టి రికార్డు ఆప్ రైట్స్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2014 జూన్ 2లోపు తెల్లకాగితాలపై కొనుగోలు చేసిన సాదాబైనామాలో క్రమబద్దీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. నవంబర్ 10 వరకు లబ్ధిదారుల నుండి సాదాబైనామాలో సుమారుగా లక్షా 23వేల 864 దరఖాస్తులను మీసేవ ద్వారా స్వీకరించారు.

2లో...




## పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలి

**: కలెక్టర్ పమేలా సత్పతి**

**చౌటుప్పల్, మార్చి 24 ప్రభాతవార్త**
గర్భిణీ మహిళలు రక్త హీనత, పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని రెండో అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. 1000 డేస్ ప్రాముఖ్యతను వివరించారు. మహిళల్లో రక్త హీనత లేకుండా చూసుకోవాలన్నారు. ఇందుకోసం చిరు ధాన్యలైన రాగులు, జొన్నలు, సజ్జలు, అరికెలు, కొర్రల వంటి వాటిని రోజు వారి ఆహారంలో తీసుకోవాలని సూచించారు. మహిళల్లో రుతుక్రమ సమయంలో తీసుకోవాల్సిన పరిశుభ్రత గురించి, మమయిళలు తమ ఆరోగ్యం గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొదటి విడతలో జిల్లాలోని బీబీనగర్, గుండాల ప్రాధమిక ఆరోగ్య కేంద్రఆల్లో జరుగుతున్న ఆరోగ్య మహిళ



## లింగోజిగూడెంలో రోడ్డు ప్రమాదం

**ఒకరు మృతి.. మరో ఐదుగురికి గాయాలు**

**చౌటుప్పల్, మార్చి 24 ప్రభాతవార్త**
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం గ్రామ శివారులో జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారు జామున ఆగి ఉన్న ఆర్టీసి బస్సును డిసిఎం ఢీకున్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సత్తుపల్లి ఆర్టీసి డిపోకు చెందిన బస్సు

## పోషణ పక్వాడను విజయవంతం చేయాలి: కలెక్టర్ వెంకట్‌రావు

**పెన్‌పహాడ్, మార్చి 24, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న పోషణ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు కోరారు. శుక్రవారం మండల కేంద్రానికి

2లో...



## ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ ఎన్నడో..?

(మొదటి పేజీ తరువాయి..)

దేశంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజలకు పనులు కల్పించే నిమిత్తం 2005, ఆగస్టు 25న అప్పటి కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. సంవత్సరంలో 100 రోజులు పని కల్పించాలి. పనులు చేపట్టేందుకు పర్యవేక్షించేందుకు గాను సిబ్బందిని కూడా నియమించారు. గ్రామ స్థాయి నుండి సిబ్బంది పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఎంత మంది కూలీలు హాజరవుతున్నారో, ఎంత పని జరిగింది తదితర వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఈ నేపథ్యంలో కొంత మేరకు సిబ్బంది కొరత ఏర్పడింది. ప్రస్తుతం గ్రామాల్లో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పనులు మంజూరు కావడంతో వేగవంతం చేశారు. కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌ల పోస్టులు ఖాళీగా ఉండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2018లో ప్రభుత్వం కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. ఆయా పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌లను నేటికీ నియమించలేదు. అయితే పాత గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కొత్త గ్రామపంచాయతీలలో అదనపు బాధ్యతలను అప్పగించారు. వారే ఉపాధి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ఎ నిబంధనల ప్రకారం ఒక్కొక్క గ్రామపంచాయతీ ఒక ఫీల్డ్ అసిస్టెంట్ ఉండాలి. కానీ అన్ని గ్రామపంచాయతీలకు లేరు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉన్నాయి. పాత గ్రామపంచాయతీలు 323 కాగా 2018లో ఏర్పడినవి 152 గ్రామపంచాయతీలు. ఐదు సంవత్సరాలు కావస్తున్నా కొత్త గ్రామపంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్‌లను నియమించకపోవడంతో ఈజీఎస్ పనుల పర్యవేక్షణ ఇబ్బందిగా మారింది. ప్రభుత్వ అనుమతితోనే ఫీల్డ్ అసిస్టెంట్‌ల పోస్టులను నియమించాల్సి ఉంటుందని ఈజీఎస్ అధికారులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ పథకం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఫీల్డ్ అసిస్టెంట్‌ల నియామకం వారి వేతనాలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రభుత్వం ప్రస్తుతం ఉన్నవారితో నడిపిస్తుందే తప్ప ఖాళీగా ఉన్న పోస్టులను మాత్రం భర్తీ చేయడం లేదు. ఇదిలా ఉండగా 2020, మార్చిలో ఫీల్డ్ అసిస్టెంట్‌లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది. తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు ఎంతో కాలం ఆందోళన చేశారు. వివిధ రాజకీయ పక్షాల నాయకులు కూడా వారి ఆందోళనలకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లను తొలగించిన తరువాత ఉపాధి పనుల పర్యవేక్షణ భాధ్యత పంచాయతీ కార్యదర్శులకు అప్పగించారు. ఉన్న పనులతో ఇబ్బంది కలుగుతుందని, పనిభారం పెరిగిందని పంచాయతీ కార్యదర్శులు అధికారులకు విన్నవించారు. మరో వైపు తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లోకి తీసుకోవాలని ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో స్పందించిన ప్రభుత్వం 2022, ఆగస్టులో తిరిగి ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకుంది. గతంలో పని చేసిన గ్రామాల్లోనే తిరిగి వారిని నియమించారు. ఎఫ్ఎల పర్యవేక్షణలో ఉపాధి పనులు కొనసాగుతున్నాయి. కానీ కొత్త గ్రామపంచాయతీల్లో మాత్రం ఎఫ్ఎల నియామకంలో జాప్యం జరుగుతుంది. కొత్త వారిని నియమించాలని ప్రభుత్వం ఆదేశిస్తే ప్రక్రియ ప్రారంభిస్తామని అధికారులు అంటున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు కొత్త, పాత గ్రామ పంచాయతీల్లో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిసెంట్ల వివరాలను ప్రభుత్వానికి నివేదించారు. పాత గ్రామపంచాయతీల్లో కూడా సుమారు 30 వరకు ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. పలు కారణాలతో సదరు పోస్టులు ఖాళీ అయినట్లు అధికారులు పేర్కొన్నారు. నియామకాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమిస్తామని అధికారులు అంటున్నారు. గ్రామాల్లో ఈజీఎస్ పనులు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో ఫీల్డ్ అసిస్టెంట్ల అవసరం ఎంతైనా ఉంది. కొత్త వారికి జాబ్‌కార్డులు జారీ చేయాలి, పనుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలి. రోజు ఎంత మంది కూలీలు హాజరయ్యారు? ఎంత పని చేశారో తదితర వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉన్నందున ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను వెంటనే నియమించాలని పలువురు కోరుతున్నారు.

## ఎదురు చూపులు ఇంకెన్నాళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

గుండాల మండలంలో 1718 మంది రైతులు సాదాబైనామాలో నవంబర్ 10లోపు దరఖాస్తులు చేసుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వస్తున్న దరఖాస్తులన్నీ ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయాలోనే మూలుగుతున్నాయి. వచ్చిన దరఖాస్తులను గ్రామాల వారిగా వేరు చేసి వడపోతకార్యక్రమానికి నిమగ్నమయ్యారు. ప్రభుత్వం ఆదేశాల కోసం స్థానిక రెవెన్యూ అధికారులు ఎదురు చూస్తున్నారు. ఎండ్లు గడిచిపోతున్న సాదాబైనామాలుపై ప్రభుత్వం సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయకపోవడంతో క్షేత్రస్థాయి అధికారులు సందిగ్ధంలో పడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల వారిగా క్షేత్రస్థాయిలో సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన నిమిత్తం రెవెన్యూ అధికారులను కేటాయించి ఏమేరకు లబ్ధిదారులకు చేయూతనందిస్తారో వేచిచూడాల్సిందే.

## మోదీ నియంతృత్వానికి పరాకాష్ట

(మొదటి పేజీ తరువాయి..)



శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశానికి చీకటి రోజులు అలుముకున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విపక్షాల అణచివేత కేంద్రం ఎంచుకున్న మార్గంగా కనిపిస్తుందని ఆయన దుయ్యబట్టారు. గత ఎనిమిదేళ్లుగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న తంతు అదేనంటూ ఆయన ధ్వజమెత్తారు. విపక్షాల అణచివేతకే మోదీ సర్కార్ ఈడీ, ఐటి, సీబీఐలను దుర్వినియోగం చేస్తుందని ఆయన ఆరోపించారు. బిజెపి దుర్మార్గాలకు కాలం చెల్లిందని, ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని మంత్రి జగదీష్‌రెడ్డి ఘాటుగా స్పందించారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయాలు దేవాలయాలు

**-శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి**

మిర్యాలగూడ క్రైం, మార్చి 24 ప్రభాతవార్త



ప్రజలు మానసిక ప్రశాంతత కొరకు అత్యాధ్మిదిక భావనాలు కలిగి సంస్కృతి, సాంప్రదాయాలకు నెలవుగా దేవాలయాలు ఉంటాయని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణం లోని నందిపాడ్‌లో నిర్మించిన సీతారామాంజనేయస్వామి నూతన విగ్రహా, ధ్వజస్త ంభప్రతిష్టాపనలో స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయకమిటి నిర్వాహకులు, కౌన్సిలర్ కర్నె ఇంద్రాగోవింద్‌రెడ్డి, పాలవరపు సత్యనారాయణలు ఆలయ మర్యాదలతో సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తిభావం పెంపొందించి శాంతిమార్గాన్ని అవలంభించాలన్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ అభివృద్ధి చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి , ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, సీనియర్ నాయకులు నాగార్జునాచారి, సైదిరెడ్డి, గుడిపాటి సైదులుబాబా, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## గర్భిణీలు రక్తహీనత, పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)



క్యాంపును ఉపయోగించుకోవాలని, ఈ సందర్భంగా మహిళలు స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచించారు. గర్భిణీలకు తెలంగాణ ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేరు నమోదు చేయించుకోవాలని, రెండు టీటీ ఇంజక్షన్లు వేయించుకోవాలని, నాలుగు నెలల నుంచి ఐరన్ మాత్రలు రోజుకు ఒకటి చొప్పున డెలివరీ అయ్యేంత వరకు 180 మాత్రలు తీసుకోవాలన్నారు. వైద్యుల సూచన మేరకు ఆహార నియమాలను పాటిస్తే సాధారణ డెలివరీ అయ్యే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. భువనగిరిలోని ఏరియా ఆస్పత్రిలో ఉచితంగా స్కానింగ్ చేయడం జరుగుతుందన్నారు. కాన్పు అయిన తర్వాత వచ్చే ముర్రు పాలను బిడ్డలకు పట్టించాలన్నారు. అంగన్‌వాడి పాఠశాలల నుంచి పై చదువుల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయించి విద్యను అభ్యసించాలని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి కెవి.కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోద, సిడిపిఓ శైలజ, కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, నేమరోపతి వైద్యులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శోభ, హెల్త్ సూపర్‌వైజర్, ఎఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడి టీచర్ సుజాత, తల్లులు తదితరులున్నారు.

## క్షయ వ్యాధి నియంత్రణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



క్షయ వ్యాధి నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రపంచ క్షయ దినోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ సిక్తాపట్నాయక్ టీబీ వ్యాధిని సంక్రమింపజేసే బ్యాక్టీరియాను కనిపెట్టిన ప్రొఫేసర్ కాక్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ తాను హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై సమీక్షా నిర్వహించినప్పుడు జిల్లాలో క్షయ నియంత్రణ కార్యక్రమం ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను అందుకొని జిల్లాను ఒక ఉన్నతమైన స్థానంలో ఉండడం గమనించానని గత సంవత్సరంలో టీబీ నోటిఫికేషన్‌లలో 73 శాతం నిక్షయ పోషన యోజన కార్యక్రమంలో జిల్లా 89 అచీవ్మెంట్ కావడం ఒక మంచి గుర్తుకు సంకేతం అని అదేవిధంగా 2023వ సంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించి క్షయ వ్యాధి నివారణలో అందరు భాగస్వాములను చేయడంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు.

## పోషణ పక్వాడను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆకస్మికంగా విచ్చేసి తహశీల్దార్ కార్యాలయంలో ధరణి పోర్టల్‌ను పరిశీలించారు. అదేవిధంగా కస్తూరి బా గాంధీ బాలికల విద్యానిలయంలో రికార్డులను, విద్యార్థుల సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో సమస్యలు గురించి తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అన్ని గ్రామాల్లో పోషణ పక్వాడలో భాగంగా అంగన్వాడీలు, మహిళా సంఘాల మహిళలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయితీ సిబ్బంది కలిసి పోషక ఆహారం తయారు చేసి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరి రావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఇంచార్జి ఎంపీఓ జానయ్య, ఎస్సో ఆసియా జెబినా, పంచాయితీ రాజ్ ఏఈ గోపి తదితరులు పాల్గొన్నారు.

## లింగోజిగూడెం రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

హైద్రాబాద్‌కు వెళ్తుంది. లింగోజిగూడెం స్టేజీ దాటిన తర్వాత ప్రయాణికుల మూత్ర విసర్జన కోసం బస్సును రోడ్డు పక్కకు నిలిపాడు. అదే సమయంలో పశ్చిమగోదావరి జిల్లా నుంచి కూరగాయల లోడుతో వెళ్తున్న డిసిఎం వాహనం బస్సును వెనుకవైపు నుంచి ఢీ కుంది. ఈ ప్రమాదంతో డిసిఎం, బస్సు రోడ్డు పక్కలో ఉన్న లోయలోకి దూసుకెళ్లాయి. డిసిఎంలో ఉన్న క్లీనర్ సైదు బాలక్రిష్ణ తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. డ్రైవర్ శ్రీనివాస్ డిసిఎం క్యాబిన్‌లో ఇరుక్కోగా పోలీసులు స్థానికుల సహాయంతో కలిసి బయటికి తీసి మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్ ఆస్పత్రికి తరలించారు. బస్సులో ఉన్న మరో నలుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతుడు సోదరుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు.

# గ్రామపంచాయితీల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

కోదాడ రూరల్, మార్చి 24 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలను ముఖ్యమంత్రి కెసిఆర్ సాకారం చేస్తున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మేళ్లచెరువు కాశీనాధం ఫంక్షన్ హాల్‌లో పంచాయితీరాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయితీ సతత్ వికాస్ పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత పాలకుల కాలంలో గ్రామాలు వెనుకబడిపోయాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల ముఖచిత్రాలను మార్చివేసిందన్నారు. గ్రామ



పంచాయితీలకు నెల నెలా నిధులు మంజూరు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. నేడు గ్రామాలు పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాల్లో రోడ్లు, మంచి నీరు, విద్యుత్, ప్రాథమిక విద్య, ప్రాథమిక ఆరోగ్యం వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామాలు అభివృద్ధిలో పోటీ పడాలన్నారు. అభివృద్ధి చెందిన గ్రామ పంచాయితీలను గుర్తించి ప్రభుత్వం అవార్డులను అందజేస్తుందన్నారు. అవార్డు గ్రామపంచాయితీలకు మరిన్ని నిధులు వస్తాయన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామ పంచాయితీలకు అవార్డులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో డీపీవో యాదయ్య, ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపిపిలు చుండూరు వెంక టేశ్వర్లు, యాతాకుల జ్యోతి మధు బాబు, ఎలకా బిందు నరేందం రెడ్డి, జడ్పీటీసీలు బాణాల కవిత నాగరాజు, మందలపు కృష్ణకుమారి శేషు, డిఎల్‌పీవో శ్రీ రాములు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఒ టిసిలు, ఆయా శాఖల అధికారులు, పాలకవర్గ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వాలి

కోదాడ టౌన్, మార్చి 24 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వాలని కోరుతూ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వంగాల పిచ్చయ్య అన్నారు. శుక్రవారం కోదాడ రూరల్ ఎంపిడివో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీల్లో పనిచేసే కార్మికుల్లో ఎక్కువ మంది ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారని, సక్రమంగా వేతనాలు ఇవ్వకపోవడంతో అనేక ఇబ ్బందులు పడుతున్నారన్నారు. అరకొరగా ఇచ్చే రూ. 8500 వేతనాన్ని సైతం నెల నెలా ఇవ్వకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందన్నారు. వేతనాలను నెలవారీగా సక్రమంగా ఇవ్వాలని, పంచాయితీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, పీఎఫ్,



ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అదే విధంగా పంచాయితీ కార్మికులకు దళిత బంధు పథకాన్ని పంచాయితీ సిబ్బందికి ప్రాధాన్యత ఇచ్చి అమలు చేయాలన్నారు. జీవో 60 ప్రకారం పంచాయితీ కార్మికులకు నెలవారీ వేతనం రూ. 16500, బిల్ కలెక్టర్లు, కారోబార్లకు రూ.19500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ. 22700 అమలు చేయాలని కోరారు. యాక్టు 2/94ను రద్దు చేసి పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు, ఓబిసి మోర్చా కోకన్వీనర్ మునగాల శ్రీను, వెలువోలు చిట్టయ్య, చల్లా వినాయకరావు, గద్దం మహేశ్వరి, మొక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయ చైతన్యం కల్పించిన టిడిపి

కోదాడ టౌన్, మార్చి 24 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో శుక్రవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు మేరకు ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని వార్డు కమిటీ అధ్యక్షుడు వనపర్తి నగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ 25వ వార్డు టిడిపికి కంచుకోట లాంటిదని, ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి అంతా టిడిపి హయాంలోనే జరిగిందన్నారు. బడుగు బలహీనవర్గాల్లో రాజకీయ చైతన్యం, బీసీలకు రాజ్యాధికారం, రిజర్వేషన్లు కల్పించిన ఘనత టిడిపిదేనన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేసి అని ్న వర్గాల అభ్యున్నతికి టిడిపి కృషి చేసిందన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందించడం లేదని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన



నిరుద్యోగ భృతి హామీ ఊసే లేదన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మారిందని, కనీసం ఉద్యోగులకు సకాలంలో వేతనాలు ఇవ్వలేని దుస్థితికి తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కన్వీనర్ సాతులూరి గురవయ్య, కొల్లు నర్సయ్య, జనపనేని కృష్ణారావు, ఒర్సు దుర్గారావు, ఉప్పతల నారాయణ, ఉప్పతల సావిత్రి, నాగమణి, అంజయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలన ర్యాలీ

అనంతగిరి, మార్చి 24 ప్రభాతవార్త

ప్రపంచ క్షయ వ్యాధి దినోత ్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్ మాట్లాడుతూ 2025 సంవత్సరం చివరి నాటికి టిబి నిర్మూలనే ధ్యేయంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రంజిత్‌కుమార్ మాట్లాడుతూ జ్వరం, రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలతో భాధపడేవారు వెంటనే తెమడ పరీక్ష చేయించుకుని క్షయ వ్యాధి నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఈ ర్యాలీలో స్థానిక సర్పంచ్ వేమవల్లి వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్లు కృష్ణవేణి, ఉపేందర్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర ్యంలో క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. క్షయ వ్యాధి రహిత సమాజాన్ని స్థాపించాలన్న లక్ష్యంతో సిబ్బంది పూర్తి స్థాయిలో పనిచేస్తున్నట్లు డాక్టర్ లక్ష్మీప్రసన్న తెలిపారు. సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేసే ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ అసుపత్రిలో లభించు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యులు హత్యానాయక్, రాగమౌనిక, మహేశ్వరి, రత్నమేరి, శైలజ, మహేష్, కళావతి, విజయ్‌కుమార్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాపుగల్లు పిహెచ్‌సికి జాతీయ నాణ్యతా ప్రమాణాల అవార్డు

కోదాడ రూరల్, మార్చి 24 ప్రభాతవార్త




మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జాతీయ నాణ్యతా ప్రమాణాల అవార్డు వరించింది. కేంద్ర బృందం ఆధ్వర్యంలో నిర్వ హించిన పరిశీలనలో 85.2 శాతంతో సూర్యాపేట జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ అవార్డు రావడం పట్ల జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హర్షం వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్ర సిబ్బంది కృషితో, జిల్లా అధికారుల సహ కారంతో సాధ్యమైనట్లు వారు తెలియజేశారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి

కోదాడ రూరల్, మార్చి 24 ప్రభాతవార్త



మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గుడిబండ వారి ద్వారా చేపలు పట్టివేత కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్య సహకార సంఘాల ద్వారా ప్రోత్సా హకాలు అందించి మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి చేయడమే కాకుండా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తూ అండగా ఉంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని, సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. చేపల పట్టివేత విషయంలో ఎలాంటి విభేదాలు లేకుండా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే ధరలో విక్రయించాలని, గ్రామస్తులు కూడా మత్స్య సహకార సంఘ సభ్యులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు, గ్రామశాఖ అధ్యక్షుడు మహ్మద్ సలీం, వార్డు సభ్యులు సురేష్, పోయిలపంగు భిక్షం, బ్రహ్మం, సహకార సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలోనే గ్రామాల్లో ప్రగతి విప్లవం

అనంతగిరి, మార్చి 24 ప్రభాతవార్త



బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో ప్రగతి విప్లవం ప్రారంభమైందని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లకారం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు బిఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కోట్లాది రూపాయాలతో గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర పుల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ కూరపాటి భూపతి, శాంతినగర్ ఎంపిటిసి కరిశె అనూష, ఉపసర్పంచ్ ఖాదర్ సాహెబ్, గ్రామశాఖ అధ్యక్షులు కర్నాటి లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు క్షత్రం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

*అనంతగిరి, మార్చి 24 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నకిరేకంటి సుందరరావు శుక్రవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులతో పాటు ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి చదువుతున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు ఉన్నతమైన పేరు తీసుకురావాలని కోరారు. మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని భవిష్యత్‌లో పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సుకన్య, నకిరేకంటి సత్యానందం, ఉపాధ్యాయులు రామతులసి, రేణుక, కృష్ణవేణి, గఫార్, శ్రీనివాసరావు, కనకరావు, పీఈటి కొండలు, గ్రామస్తులు నకిరేకంటి శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణకు కృషి చేయాలి

*నడిగూడెం, మార్చి 24 ప్రభాతవార్త*



క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న అన్నారు. వరల్డ్ టిబి డే సందర్భంగా వైద్య సిబ్బంది శుక్రవారం త్రిపురవరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో డాక్టర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ క్షయ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన తరువాత ప్రతి నెలా రూ. 500 పౌష్టికాహారం నిమిత్తం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఒకరి నుండి మరొకరికి వ్యాధి వ్యాపించనున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాగమౌనిక, హత్యానాయక్, మహేశ్వరి, శైలజ, మహేష్, రత్నమేరి, కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, మంజుల, రాధ, గీత, పద్మావతి, కిరణ్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*నడిగూడెం, మార్చి 24 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఈ నెల 26న వల్లాపురంలో జరిగే మండల ఆత్మీయ సమ్మేళనానికి భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్యలు కోరారు. స్థానికంగా శుక్రవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మంచి లక్ష్యంతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నందున పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, బాణాల నాగరాజు, కాసాని వెంకన్న, మౌలానా, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటు ఖాయం

*నడిగూడెం, మార్చి 24 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై తప్పుడు కేసులు పెట్టించి జైలుకు పంపుతున్న నేపథ్యంలో ప్రజలు తిరుగుబాటు చేయడం ఖాయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నడిగూడెంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం కుబేరులకు కొమ్ముకాస్తుందన్నారు. బ్రిటీష్ పాలనను తలపిస్తుందన్నారు. దేశ ప్రజల గొంతుక అయిన రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్, రాహుల్‌గాంధీని చూస్తే మోదీ, బిజెపి ప్రభుత్వానికి వణుకు పుడుతుందన్నారు. అందుకే తప్పుడు కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి



రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, నాయకులు బోళ్ల నర్సిరెడ్డి, వెంకన్న, లింగరాజు, వెంకటరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రంగయ్య, సురేష్, నాగరాజు, సైదులు, విజయ్, సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిర వార్షికోత్సవ వేడుకలు

*నడిగూడెం, మార్చి 24 ప్రభాతవార్త*



మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో శ్రీ షిర్డి సాయిబాబా మంది 26వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు షిర్డి సాయిబాబా అనుగ్రహం పొందాలన్నారు. ఆధ్యాత్మిక అవసరమన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్కరు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, మాజీ ఎంపిటిసి నలమాద నారాయణరావు, లాల్ మహ్మద్, శ్రీనివాస్, నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు చుక్కా బాబూరావు, సత్యనారాయణ, బాలకోటేశ్వరరావు, భాగ్యలక్ష్మి, ఉమారాణి, రమాదేవి, చుక్కమ్మ, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయితీ సర్పంచ్‌లకు సన్మానం

*మునగాల, మార్చి 24 ప్రభాతవార్త*



గ్రామపంచాయితీల అభివృద్ధ సాధనకు కృషి చేస్తున్న సర్పంచ్‌లకు ఉత్తమ అవార్డులకు ఎంపిక చేసి శుక్రవారం కోదాడలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని గణపవరం, బరాఖత్‌గూడెం, నర్సింహపురం, రేపాల, కోదండరామపురం, కలకోవ పలు గ్రామాల సర్పంచ్‌లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయితీలో సేవలను గుర్తించి తమను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలకు సేవలందించే దిశగా గ్రామాల్లో గ్రామాభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అవార్డులతో గ్రామాల్లో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జవహర్‌నాయక్, ఎంపీవో భూపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## టిబి నోడల్ ఆఫీసర్‌కు అవార్డు

*మునగాల, మార్చి 24 ప్రభాతవార్త*



మండలంలో టిబి నోడల్ ఆఫీసర్‌గా లింగం రామకృష్ణ జిల్లా ఉత్తమ టిబి యూనిట్ అవార్డును శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ పటేల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఆయనకు అవార్డు రావడం పట్ల డాక్టర్ యెల్లా శ్రీశైలం, హాస్పిటల్ ఉద్యోగులు, సిబ్బంది లింగం రామకృష్ణను అభినందించారు.

## పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

*నడిగూడెం, మార్చి 24 ప్రభాతవార్త*



విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బి. సులోచన అన్నారు. శుక్రవారం పాఠశాలలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశలోనే పోషక విలువలతో కూడిన పాలు, ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు తినాలన్నారు. యాపిల్ ఆకారంలో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరయ్య, ముత్యాలయ్య, నాగమణి, మల్లిక, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మార్చిలోనే మంచి నీటి కటకట

*మునగాల, మార్చి 24 ప్రభాతవార్త*

వేసవికి ముందుగానే మార్చి నెలలోనే మండలంలోని పలు గ్రామాల్లో మంచి నీటి కటకట ఏర్పడింది. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గ్రామపంచాయితీ నీటిపైనే ఆధారపడిన ప్రజలకు గొంతెండు తుంది. మండలంలో తీవ్ర స్థాయిలో మంచి నీటి కటకట ఏర్పడటంతో నిత్యం తాగు నీటికై మినరల్ వాటర్‌ను కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పలు గ్రామాల ప్రజలు మంచి నీటికై మినరల్ వాటర్ ప్లాంట్‌లను ఆశ్రయించడంతో మినరల్ వాటర్‌కు గిరాకీ పెరిగింది. ఇదిలా కొనసాగితే మంచి నీటి కోసం వ్యవసాయ బోర్లు, బావులను ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తుందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా ఆయా గ్రామాల కార్యదర్శులు, సర్పంచ్‌లు మంచి నీటి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుని వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## జిల్లా ఉత్తమ టిబి సూపర్‌వైజర్‌గా నిమ్మల వెంకటేశ్వర్లు

*అనంతగిరి, మార్చి 24 ప్రభాతవార్త*



మండలంలోని అనంతగిరి, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్షయ వ్యాధి(టిబి) సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న నిమ్మల వెంకటేశ్వర్లు జిల్లా ఉత్తమ టిబి యూనిట్ అవార్డును శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ పటేల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటినియల్ డిస్ట్రిక్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ టిబి డే అవగాహన సదస్సు

*నకిరేకల్, మార్చి 24, ప్రభాతవార్త :*





లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటినియల్ డిస్ట్రిక్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు వరల్డ్ టిబి డే ను పురస్కరించుకొని అవగాహన సదస్సు మన నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో క్లబ్ అధ్యక్షులు మారెడి చంద్రశేఖర్ శెట్టి అధ్యక్షతన కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి మరియు హెల్త్ సూపర్వైజర్ రామకృష్ణల సహకారంతో ఏర్పాటు చేసిన సమావేశంలో దేశంలో 2025 వరకు సంపూర్ణ క్షయ వ్యాధి నివారణ జరగాలని అందుకోసం చర్యలు తీసుకోవాలి సమావేశంలో పాల్గొన్న వారు సూచించారు. ఆశ వర్కర్‌కి అవార్డు మరియు టిబి పేషెంట్‌లకు పౌష్టికాహారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డియంహెచ్‌ఓ డా. కొండల్‌రావు, డిటిడిసి డా. చక్రవర్తి, డిప్యూటి డియంహెచ్‌ఓ డా. వేణుగోపాల్ రెడ్డి, నకిరేకల్ మెడికల్ ఆఫీసర్ డా.వెంకన్న, ఒగోడు మెడికల్ ఆఫీసర్ యోగశ్విని, కేతేపల్లి మెడికల్ ఆఫీసర్ డా.అర్చన, కట్టంగూర్ మెడికల్ ఆఫీసర్ డా. శ్వేత, యగ్ర శంభులింగం, డిసి మెంబర్స్ రావిరాల అశోక్, కె. బుచ్చిరెడ్డి అధ్యక్షులు మారెడి చంద్రశేఖర్ శెట్టి, ఎలిసి శాలిగౌరారం అధ్యక్షులు శ్రీనివాసన, ప్రధాన కార్యదర్శి వంటెపాక సోమేష్, ట్రెజరర్ కందాల వెంకట్‌రెడ్డి, కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, యానాల రాంరెడ్డి, యన్నం శ్రీనివాస్, హెల్త్‌స్టాఫ్ ఆశ వర్కర్స్ మరియు పట్టణ ప్రజలు ఎక్కువ మంది హాజరై కార్యక్రమమును విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలుపుచున్నాను.

## రాష్ట్రీయ భాష హిందీ కేంద్ర ప్రభుత్వం కార్యాలయాలు, సంస్థలలో అమలు చేయాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :*



రాష్ట్రీయ భాష హిందీ రోజువారి వినియోగాన్ని పెంపొందించాలని, ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా హిందీలో అమలు చేయాలని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్, బ్యాంకర్ల నల్లగొండ పట్టణ అధికార భాషా కమిటీ సభ్యులు ప్రశాంత్‌కుమార్ ఒరియార్ కోరారు. గురువారం రాత్రి బ్యాంకర్ల నల్లగొండ పట్టణ అధికార భాషా అమలు కమిటి 19వ అర్ధవార్షిక సమావేశం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్, నల్లగొండ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, భీమా కంపెనీలు, వివిధ కార్యాలయాల్లో రాష్ట్రీయ భాష హిందీ వినియోగాన్ని అమలు చేసేందుకు ఆయన పలు సూచనలు చేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేతనం పెంచాలని మున్సిపాలిటీ ఎదురుగా నిరసన

*నకిరేకల్, మార్చి 24, ప్రభాతవార్త :*



భారతీయ జనతా పార్టీ నకిరేకల్ మున్సిపాలిటీ ఎస్సీ మోర్చా నాయకులు చినేని జానీ గారి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు వేతనం పెంచాలని మున్సిపాలిటీ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, నకిరేకల్ పట్టణ అధ్యక్షులు పల్స శ్రీనుగౌడ్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ మున్సిపాలిటీలో కార్మికులకు జీతభత్యాలను పెంచాలని కార్మికుల యొక్క ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కొత్త ఉద్యోగాలను వేయాలని కార్మికులకు దళిత బంధు ఇచ్చి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కూడా కట్టివ్వాలని బిజెపి నకిరేకల్ మున్సిపాలిటీ ఎస్సీ మోర్చా తరపున డిమాండ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా దాకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలడుగు నగేష్, ఓబిసి మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తాడికొండ రాంమూర్తి పట్టణ ఉపాధ్యక్షులు నారగోని వెంకటేశ్వర్లు పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు జాల వెంకన్న, మల్లేబోయిన నాగరాజు, జాల ప్రవీణ్ తలారి జానయ్య, యాసారపు వెంకన్న, కొండేటి మల్లయ్య, దొమ్మాటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం

*నల్లగొండ అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త :*



గాంధీ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు మెట్ట సాయికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్యం ఠాక్రే హాజరై మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వచ్చే ఎలక్షన్‌లో ఫిషర్మెన్ కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకరావడానికి ముఖ్యపాత్ర పోషించాలని మార్గదర్శకంగా చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పిసిసి ప్రచార కార్యదర్శి మధుయాస్కి గౌడ్, సిడబ్ల్యూసి మెంబర్ బోసురాజు, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, నల్లగొండ జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడిగ శ్రీనివాసులు, రాష్ట్ర కోశాధికారి సింగారపు విజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటి కృష్ణ పాల్గొనడం జరిగింది.

## పేద విద్యార్థినికి రూ. 10వేలు ఆర్థిక సహాయం

### నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు


*నకిరేకల్, మార్చి 24, ప్రభాతవార్త :*



నకిరేకల్ మండలంలోని నోముల గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని నర్సింగ్ శివాని ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితిల దృష్ట్యా చదువు మానేద్దాం అనుకునే క్రమంలో సమాచారం తెలుసుకున్న గౌరవ ఎంపిపి విద్యార్థిని చదువుకు తమ బిజిఆర్ ఫౌండేషన్ ద్వారా తక్షణ ఖర్చుల నిమిత్తం రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. విద్యార్థిని చదువుకు ఇంకా ఏమైన ఖర్చులున్న ఆర్థికంగా అండగా వుంటానని భరోసానిచ్చారు. విద్యార్థిని తండ్రి అనారోగ్యంతో బాధపడుతుండగా తల్లి గ్రామంలో చిన్న హోటల్ నడుపుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తుంది. ఆగిపోతున్నందనుకున్న తనకూతురి చదువుకు అండగా నిలిచిన ఎంపిపికి తాము ఎల్లప్పుడు రుణపడి ఉంటామని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి సభ్యురాలు సామ మల్లమ్మ, సామ రవీందర్‌రెడ్డి, పాలెం ఉపసర్పంచ్ మల్లారెడ్డి, సంతోష్‌రెడ్డి, రఘు, నాగరాజు, తిరుమలేష్, లింగారెడ్డి, నాగరాజు, శ్రీను, వినయ్, వెంకట్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, వాహీయా ముగ్దూమ్, సురేష్, నవీన్, రాజు, గోపి, మనోహర్‌రెడ్డి, సైదులు, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీ అవార్డులను అందజేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కేతేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :*



జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం పురస్కరించుకొని కేతేపల్లి మండలం లోని వివిధ గ్రామాల నుంచి ఎంపిక అయిన గ్రామ పంచాయతీ లకు అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై సర్పంచులను సన్మానించి మెమెంటో అందజేశారు.

## నిరుపేదలకు వరం సిఎం సహాయ నిధి

### : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కేతేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :*



అనారోగ్యంతో బాధపడే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం వంటిదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన మారయ్యకు సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2లక్షల 50వేలు ఎల్‌ఓసి చెక్కును మరియు నకిరేకల్ మండల పాలెం గ్రామానికి చెందిన నోముల యాదగిరి రూ. 2లక్షల ఎల్‌ఓసి చెక్కును శుక్రవారం నార్కట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులు కుటుంబ సభ్యులకు అందజేశారు.

## బత్తిని వీరయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన నకిరేకల్ జెడ్పిటిసి మాధ ధనలక్ష్మినగేష్ గౌడ్

*నకిరేకల్, మార్చి 24, ప్రభాతవార్త :*

నకిరేకల్ మండలం వల్లభాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బత్తిని రామకృష్ణ తండ్రి బత్తిని వీరయ్య అనారోగ్యముతో మృతి చెందగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి నకిరేకల్ జెడ్పిటిసి మాధ ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ భీమనబోయిన వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు నిమ్మల సైదులు, వినోద్, విజయ్ తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*కేతేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :*



ఇప్పలగూడెం గ్రామంలో మంటిపల్లి లింగయ్య అనారోగ్యంతో మరణించడంతో వారికి ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు వంటల చేతన్‌కుమార్ మరియు వార్డు మెంబర్లు నాయకులు గద్దల చంద్రయ్య, మట్టిపెల్లి వెంకన్న, మట్టిపల్లి విజయ్‌కుమార్, జనార్ధన్, రాగం రాజు, గోల నాగార్జున్ పాల్గొన్నారు. మట్టిపెల్లి పెద్దలు శివమణి చందు, మట్టిపెల్లి సోములు, ఆవుల లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

*శాలిగౌరారం, మార్చి 24 ప్రభాతవార్త*



మండలంలోని శాలిలింగోటం గ్రామానికి చెందిన కొప్పుల శ్రీను కుమారుడు యశ్వంత్ సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నాగారం బిసి గురుకుల పాఠశాలలో ఈ నెల 16న నీటి సంపు ట్యాంకు గోడ కూలిన ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ శుక్రవారం గ్రామంలోని మృతుడి ఇంటికి వెళ్లి యశ్వంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. యశ్వంత్ కుటుంబానికి ప్రభుత్వపరంగా రూ. 2 లక్ష చెక్కును అందజేశారు. తక్షణ సాయంగా రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అర్హతను బట్టి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇసా ్తమని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళిత బంధు పథకం అమలుతో పాటు నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, గుండ శ్రీనివాస్, మామిడి సర్వయ్య, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్య సిబ్బందికి అవార్డులు

*శాలిగౌరారం, మార్చి 24 ప్రభాతవార్త*



ప్రపంచ క్షయ వ్యాధి నియంత్రణ దినోత్సవం సందర్భంగా మండలంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వైద్య సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండల్‌రావు అవార్డులు అందజేశారు. ఉత్తమ గురజాల ఎఎన్ఎంగా మెండే నాగమణి, మాధారం హెల్త్ అసిస్టెంట్‌గా ఆర్. అంజయ్య, మాధారం ఆశా వర్కర్ రేష్మీలను మెమొంటో, ప్రశంసా పత్రాలను అందజేసి డీఎంహెచ్‌వో కొండల్‌రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిటిసీవో కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డిఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, మండల వైద్యాధికారి వెంకన్న, టిబి సూపర్‌వైజర్ యాసారపు రామకృష్ణ, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, నకిరేకల్ లయన్స్ క్లబ్ సెంటినీయల్ అధ్యక్షుడు చంద్రశేఖర్ శెట్టి, శాలిగౌరారం అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నూక సత్తయ్యయాదవ్‌ను పరామర్శించిన నాగరిగారి ప్రీతమ్

*శాలిగౌరారం, మార్చి 24 ప్రభాతవార్త*



మండలంలోని కొండాపురం గ్రామంలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదం లో గాయపడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నూక సత్తయ్యయాదవ్‌ను శుక్రవారం వారి నివాసంలో కలిసి పరామర్శించి యోగక్షేమాలను గురించి టిపిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతమ్ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాధవరం ఎంపిటిసి నోముల జనార్ధన్ యాదవ్, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు పెరుమాండ్ల నరేష్, ఉపాధ్యక్షుడు దేవరకొండ వెంకన్న, జంగిలి మారయ్య, దేవరకొండ కృష్ణమూర్తి, దేవనబోయిన సైదులు, మాదగోని దామోదర్, జంగిలి రాములు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నా కూతురును కిడ్నాప్ చేసిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని ఎస్పీకి వినతి

*నల్లగొండ టౌన్, మార్చి 24 ప్రభాతవార్త*

ఆస్తి కోసం తన కూతురిని, మనవరాలిని కిడ్నాప్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం జిల్లా ఎస్పీ అపూర్వరావుకు గోలి నరసింహ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మునుగోడు మండలం పులిపలుపుల గ్రామానికి చెందిన గోలి నరసింహ విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అపూర్వరావును కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. గోలి నర్సింహకు కూతురు గౌతమి, మనవరాలిని అదే గ్రామానికి చెందిన బొల్గూరి నర్సింహ మాయమాటలు చెప్పి మోసం చేసి కిడ్నాప్ చేశాడని ఫిర్యాధులో పేర్కొన్నారు. తన కూతురు భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాటి నుండి నా వద్దనే తన కుమార్తెతో కల్సి ఉంటుందని తెలిపారు. బొల్గూరి నర్సింహ తన కూతురి వద్ద ఉన్న నగదు, బంగారం కాజేయడం కోసం ఈ నెల 5న మాయమాటలు చెప్పి తల్లీ కూతురిని కిడ్నాప్ చేశాడని పేర్కొన్నారు. మునుగోడు పోలీసులకు ఫిర్యాధు చేయగా కేసు నమోదు చేశారే తప్ప నర్సింహను అరెస్టు చేయలేదని తెలిపారు. నర్సింహ హైద్రాబాద్‌లో అనేక రకాల మోసాలకు పాల్పడుతున్నాడని హయత్‌నగర్, ఎల్‌బినగర్, వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లలో బొల్గూరి నర్సింహపై కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసి జైలుకు వెళ్లిన వ్యక్తి తన కూతురు వద్ద ఉన్న నగదు, బంగారం కాజేయడం కోసం మోసపూరితంగా కిడ్నాప్ చేసి దాచి ఉంచాడని ఆరోపించారు. వెంటనే బొల్గూరి నరసింహను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్రను నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య

*కేతేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :*



స్థానిక మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి హాత్‌సే హాత్ జోడో యాత్రను నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్, మరియు హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ప్రతి ఇంటికి గడపగడపకు చేరవేస్తూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని దేశంలోని, రాష్ట్రంలోగాని అధికారంలోకి తీసుకురావడానికి మన అందరిపై బాధ్యత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేదల బడుగు, బలహీన వర్గాల పార్టీ రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తుందన్నారు. అలాగే రూ. 500 సిలిండర్ ఇస్తూ ఇంటి స్థలం ఉన్నవారికి ప్రతి ఒక్కరికి రూ. 5లక్షలు ఇస్తూ సొంత ఇంటి కల నెరవేరుస్తుందన్నారు. అనంతరం ఆయన స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పాటు విలేకరుల సమావేశంలో పాల్గొని నకిరేకల్ నియోజకవర్గంలో అదిష్టానం ఎవ్వరికి ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చిన తన వంతు సహకారం అందిస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మాజీ డిసిసి కార్యదర్శి కోట పుల్లయ్య కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ యూసుఫ్ జాని, కేతపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ముత్తయ్య, ఓబిసి సెల్ మాజీ నల్లగొండ అధ్యక్షులు వనమాల రమేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి సహకరించాలి

*నల్లగొండ టౌన్, మార్చి 24 ప్రభాతవార్త*



నల్లగొండ పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగసా ్వమ్యం కావాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి అన్నారు. వార్డు వాచ్, హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 41వ వార్డులో గల పద్మావతి కాలనీలో వార్డు కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడి ్డతో కలిసి పర్యటించారు. ఈ సందర ్భంగా కాలనీలో ఉన్న పార్కులు మొక్కలు నాటి నీటిని పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో అసంపూర్తిగా ఉన్న యుజిడి పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వీధిలైట్లు, పారిశుద్య సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని, కాలనీలో ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు నాటాలని హరితహారం సిబ్బందికి సూచించారు. కాలనీవాసులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారానికి ఒక రోజు శ్రమదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేసుకుని శుద్ధి చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల పన్నులను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, డీఈ అశోక్, ఏఈ దిలీప్, రవీందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ముర్తుజా, హరితహారం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయితీలకు అవార్డుల పంపిణీ

*నిడమనూరు, మార్చి 24 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని 14 గ్రామపంచాయితీలను ఉత్తమ గ్రామపంచాయితీలుగా ఎంపికైన సందర ్భంగా ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులకు అవార్డులను పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డులు గ్రామ పంచాయితీలను మరింత ప్రోత్సహించే విధంగా ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి చేకూరి హనుమంతరావు, సర్పంచ్ మేరెడ్డి పుష్పలత, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, ఎంపీవో రామలింగయ్య, ఎంపిటిసి రాణి, జ్యోతి, లక్ష్మి, అల్లం శ్రీను, భాస్కర్ నారాయణ, నాగేంద్ర, శోభ, శంకర్, రవి, రామలింగమ్మ, సత్యనారాయణ, సైదమ్మ, పిల్లి రమేష్, విజయ్ కుమార్, జంగిలి రాములు, అర్వ స్వాతి, అండాలు నాయుడు, కార్యదర్శి లింగయ్య, కొండా కృష్ణవేణి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు - మన బడితో నాణ్యమైన విద్య

*శాలిగౌరారం, మార్చి 24 ప్రభాతవార్త*

తెలంగాణలో నాణ్యమైన విద్యనందించాలనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ మన ఊరు – మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని వల్లాల ప్రభుత్వ పాఠశాలలో సుమారు రూ. 42 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులకు, మంచి నీరు, ఇతర అవసరాలకు శంఖుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మద్యతరగతి విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద ్యను చేరువ చేయాలనే సంకల్పంతో కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. పాఠశాలల అభివృద్ధి విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు చేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయ చంద్రారెడ్డి, జడ్పీటీసి ఎర్ర రణీల యాదగిరి, సర్పంచ్ ఎస్‌కె ఇంతియాజ్, ఎంపి టిసి మారగోని కవిత రామలింగం, తహసీలా ్దర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో నాగయ్య, ఎంపీడీవో రేఖల లక్ష్మయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, మామిడి సర్వయ్య, గుండ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# తుర్కపల్లి మండలంలో నేషనల్ పంచాయతీ అవార్డులు



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేషనల్ పంచాయతీ అవార్డులు కార్యక్రమాన్ని శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గ్రామపంచాయతీ అవార్డులో తుర్కపల్లి ప్రథమ, వాసాలమర్రి ద్వితీయ, మల్కాపూర్ తృతీయ బహుమతి, ఆరోగ్యకరమైన గ్రామపంచాయతీ అవార్డుల్లో వాసాలమర్రి ప్రథమ, నాగాయపల్లి ద్వితీయ, చిన్న లక్ష్మాపూర్ తృతీయ, పిల్లల వికాసాభివృద్ధి గ్రామపంచాయతీ రుస్తాపూర్ ప్రథమ, దయ్యం బండ తండా ద్వితీయ, నాగాయపల్లి తృతీయ, తగినంత నీరు గల గ్రామపంచాయతీ బాబులు నాయక్ తండా ప్రథమ, దత్తాయపల్లి ద్వితీయ, తిరుమలాపూర్ తృతీయ, పచ్చనదం పరిశుభ్రత గల గ్రామపంచాయతీ తుర్కపల్లి ప్రథమ, ములకలపల్లి ద్వితీయ, ధతాయపల్లి తృతీయ, స్వయం సమృద్ధితో కూడిన మౌలిక సదుపాయాల గ్రామపంచాయతీ మోతిరామ్ తండా ప్రథమ, వెంకటాపూర్ ద్వితీయ, మల్కాపూర్ తృతీయ, సామాజిక భద్రత గల గ్రామపంచాయతీ మాదాపూర్ ప్రథమ, వాసాలమర్రి ద్వితీయ, దత్తాయిపల్లి తృతీయ, ఉత్తమ గ్రామ పరిపాలన గల పంచాయతీ వాసాలమర్రి ప్రథమ, దత్తాయిపల్లి ద్వితీయ, వెంకటాపూర్ తృతీయ, మహిళ స్నేహపూర్వక పంచాయతీ మాదాపూర్ ప్రథమ, రాంపూర్ తండా ద్వితీయ, వేలుపల్లి తృతీయ అవార్డులను గెలుచుకున్నారు. అనంతరం వారికి మెమెంటోతో సహా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలే కాకుండా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలు అవార్డులు అందుకునేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పివైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసందర్, ఎంపీడీఓ బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, గిద్దె కరుణాకర్, మోహన్‌బాబు, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, వెన్నుకుచ్చి రామ్మోహన్ శర్మ, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, ఇమ్మడి మల్లప్ప, శ్రీనివాస్‌రెడ్డి, అమల బాలకృష్ణ, వంకరి లావణ్య, బిచ్చు నాయక్, యాట పోచమని, గుడిపాటి వాణి, రమావత్ మంజుల మహేందర్, పంచాయతీ కార్యదర్శిలు శైలజ, శ్రీనివాస్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

**-దివ్యాంగులకు ఉచిత కరెంటు ఇవ్వాలి**

**-ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి మనం ఉపేందర్**



**భూదాన్‌పోచంపల్లి ప్రభాతవార్త:**
దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక పోచంపల్లి మండల కమిటీ సమావేశం అధ్యక్షులు ఏర్పుల శివయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి మనం ఉపేందర్ హాజరై మాట్లాడుతూ.. దివ్యాంగులకు పోచంపల్లి మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఇప్పటికి కూడా ఇవ్వడం లేదు. దివ్యాంగులకు వెంటనే ఇవ్వాలి, ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయాలని, దివ్యాంగులకు ఉచిత కరెంటు ఇవ్వాలి, దివ్యాంగులకు అన్ని రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలి, దివ్యాంగులకు దివ్యాంగుల పిల్లలకు శిశువు నుండి పైచదువులు చదివేదాకా ఉచిత చదువు ప్రభుత్వమే భరించాలి. దివ్యాంగులకు గురుకుల పాఠశాల జిల్లా సెంటర్‌లో ఏర్పాటు చేయాలి. దివ్యాంగులకు 21 రకాల వైఖల్యం చెందిన సర్టిఫికెట్లు వెంటనే అమలు చేయాలి, ఎందుకంటే ఇప్పటికీ కొన్ని మాత్రమే అమలైతున్నాయి. మిగతావి అన్ని రకాల వైఖల్యాలకి అమలు చేయాలి, దివ్యాంగునికి ప్రతినెలా ఒకటో తారీకు నుండి 5 తారీకు లోపు పింఛను పంపిణీ చేయాలి, దివ్యాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు, 35 కిలోల బియ్యం ఇవ్వాలి, దివ్యాంగునికి అన్ని బస్టాండ్‌లో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి, దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కొరకు 100% సబ్సిడితో రూ.10లక్షలు బ్యాంకు ద్వారా ఎలాంటి షరతలు లేకుండా రుణం ఇవ్వాలి. మానసిక దివ్యాంగుని కుటుంబాలకు నెలకు రూ.25వేలు ఇవ్వాలి. ప్రతి దివ్యాంగునికి అన్ని రకాల పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పోచంపల్లి మండలం టౌన్ నూతన కమిటీలు ఎన్నుకోబడ్డాయి. అధ్యక్షులు ఏర్పుల శివయ్య, ఉపాధ్యక్షులు దోర్నాల పారిజాత, వీరమల్ల రామచంద్రం, పి.వెంకటేశం, ప్రధాన కార్యదర్శి చుక్క నరేష్, సహాయక కార్యదర్శి కాసుల మల్లేశం, లంగూర్ జంగయ్య, మధు, కోశాధికారి కృష్ణస్వామి, పోచంపల్లి మున్సిపాలిటీ గౌరవ అధ్యక్షులు చేరిక ఆనంద్, అధ్యక్షులు దేవరయ్య, బిక్షపతి, ఉపాధ్యక్షులు భువనగిరి ఆంజనేయులు, కొండ శ్రీనివాస్, సంకర రవీందర్, ప్రధాన కార్యదర్శి అందే శేఖర్, సహాయక కార్యదర్శి వంగూరి నరసింహా, రవీందర్, ప్రధాన కార్యదర్శి డబ్బికర్ జగన్, కోశాధికారి ఆడెపు సిద్ధులు, కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం యాదగిరిగుట్ట ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ ఆధ్వర్యంలో పోచంపల్లి టై అండ్ డై సహకారంతో దివ్యాంగులకు ఉచిత బస్ పాస్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.కృష్ణయ్య, జే.పద్మ, ఏ.సుజాత, పి.శివకళ, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన రంజాన్ మాసం.!

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



ముస్లింలకు పవిత్ర మాసమైన రంజాన్ నెల ప్రారంభంతో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో శుక్రవారం మొదటి దినాన్ని ఉపవాస దీక్షలతో ప్రారంభించారు. సాయంత్రం ఆరు తర్వాత ఉపవాసాన్ని విరమిస్తూ ఇఫ్తార్ విందుగా పండ్లు, ఫలాలు స్వీకరిస్తారు. ప్రతిరోజు మాదిరిగానే 5 సార్లు అల్లాను స్మరిస్తూ ఉపవాస ప్రార్థనలు నిర్వహించడం అనవాయితీ. 30 రోజుల అనంతరం రంజాన్ పర్వదినాన్ని పండుగగా జరుపుకుంటారు.

# రేపు నాగార్జున సహకార సంఘం 54వ సర్వసభ్య సమావేశం

**మోత్కూరు, ప్రభాతవార్త :**
మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో నాగార్జున రైతు సేవ సహకార సంఘం 54వ సర్వసభ్య సమావేశం శనివారం ఆర్యవైశ్యభవన్‌లో నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, సహకార సంఘం కార్యదర్శి కే.వరలక్ష్మి తెలిపారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ .. 54వ సర్వసభ్యసమావేశానికి రైతు సహకార సంఘ సభ్యులందరూ సకాలంలో హాజరై చర్చనీయాంశాల్లో పాల్గొనాలని వారు కోరారు. పరిపాలన నివేదిక 01.04.2022 నుండినుండి 24.03.2023 వరకు వార్షిక జమ ఖర్చుల ఆమోదం, పంట రుణముల రెన్యూవల్ చేయుట గురించి, దీర్ఘకాలిక రుణములు చెల్లించని అప్పుదారులపై ఈపీ చేయుట గురించి, ఓటీఎస్ 35 శాతం వరకు పొడిగించుట గురించి మరియు అధ్యక్షుల అనుమతితో ఇతర అంశాలు చర్చించడం జరుగుతుందని పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి తెలిపారు.

# పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం

**మోత్కూరు, ప్రభాతవార్త :**



గ్రామాలలో నివసించే పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని మోత్కూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొన్నచీబోయిన రమేష్ అన్నారు. మోత్కూరు మండలం రాగిబావి గ్రామానికి చెందిన పెసర సోమిరెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.32,500ల చెక్కును శుక్రవారం వారి ఇంటి వద్దకు వెళ్ళి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందని, వారిని ఆదుకోవడమే రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందజేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంపాక నాగయ్య, మాజీ ఎంపీటీసీ పానుగుళ్ళ విష్ణుమూర్తి, గ్రామశాఖ అధ్యక్షుడు పసునూరి సత్తిరెడ్డి, అరిగె సాయిలు, రాంపాక రాములు, రాంపాక మట్టగిరి, యెన్నం మధుసూదన్‌రెడ్డి, కొలగం దామోదర్ రెడ్డి. ఎలుగు నర్సి రెడ్డి, ఎలుగు యాదిరెడ్డి, రాంపాక మల్లేశ్యం, తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలు తినండి-ఆరోగ్యాన్ని పొందండి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



పోషణ అభియాన్ పక్షోత్సవాలలో భాగంగా మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో 1వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ నిమ్మనగోటి జోజి అధ్యక్షత వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మధురమ్మ పాల్గొని మాట్లాడుతూ.. పిల్లలందరూ పోషకహార పదార్థాలను, చిరుధాన్యాలను ఆహారంగా తీసుకొని ఆరోగ్య వంతంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు ప్రకృతి పరంగా లభించే పండ్లను, కూరగాయలను, చిరుధాన్యాన్ని తీసుకోవడం వల్ల పోషక పదార్థాలు ఎక్కువగా ఉండడంతో మండల ఎంపీపీ దర్శనాల అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, యాదగిరి సంఘ బంధం సభ్యులు సుజాత, స్వప్న, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్లు నిరీక్షణ, కవిత, ఆశా వర్కర్లు మహాలక్ష్మి, తల్లులు, గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వలిగొండ ప్రభాతవార్త:**



ఇటీవల కాలంలో అనారోగ్యాలకు గురై ఆస్పత్రి పాలుకాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన చెక్కు పంపిణీ చేశారు. మండలంలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన జువ్వగాని శ్రీనివాస్‌కు రూ.48వేల చెక్కు, వెల్వర్థి గ్రామానికి గుండు అంజయ్యకు రూ.36వేల చెక్కు, వలిగొండ పట్టణానికి చెందిన మొహమ్మద్ మీరా జన్స్‌కు రూ.60వేల చెక్కును, మోతే డెవిస్‌రాజ్‌కు రూ.60వేలు, చిన్నం కమలమ్మకు రూ.57వేల చెక్కు, పడిగం ఉదయ్‌కు రూ.40వేల చెక్కు, సందరపు లక్ష్మి రూ.20వేల చెక్కు, మోతే నర్సమ్మకు రూ.12వేల చెక్కు మంజూరు కాగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆయ గ్రామల సర్పంచులు, నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ మొగుళ్ళ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మాల వెంకట్‌రెడ్డి, ఎమ్మే లింగస్వామి, మద శంకర్‌గౌడ్, రేపాక సందీప్‌రెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేషం, పసల అన్న మేరీ, ఐటిపాముల రవీంద్ర, మమిండ్ల రత్నయ్య, పల్సం రాజు, మోటే నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలి

## : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి





*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

ప్రభుత్వ నిర్దేశించుకున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం 58,59,76,118 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడుభూములు, తెలంగాణకు హరితహారం, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇంటర్ పదవ తరగతి పరీక్షల జిల్లా కలెక్టర్‌లతో వీడియోకాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి సమీక్షించారు. కంటి వెలుగు అంశంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్షిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 86.5లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి 14.23 లక్షల రీడింగ్ కళ్ళద్దాలను పంపిణీ చేశామని, 10.37 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఆర్డర్ చేయగా జిల్లాలకు 5లక్షలకు పైగా ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు చేరాయని సిఎస్ తెలిపారు. జిల్లాలకు చేరిన ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను త్వరితగతిన లబ్దిదారులకు వారి ఇంటి వద్ద అందించే విధంగా కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిఎస్ సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం ప్రారంభించిన ఆరోగ్య మహిళ కేంద్రాలపై ప్రజలలో మరింత విస్తృత ప్రచారం కల్పించాలని రిఫరల్ ఆసుపత్రిలో అవసరమైన వసతులు కల్పిస్తున్నామని మహిళలకు పూర్తి చికిత్స ప్రాధాన్యతతో ఉచితంగా అందిస్తామని అన్నారు. భూములు క్రమబద్ధీకరణ అంశానికి సంబంధించి ప్రభుత్వ జారీ చేసిన ఉత్తర్వులు సంఖ్య 58,59,76,118లకు సంబంధించి పురోగతిపై సిఎస్ ఆదేశాలు జారీచేశారు. ప్రభుత్వ ఉత్తర్వు 58 సంబంధించిన పెండింగ్ పట్టాలను మార్చి చివరి నాటికి పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59కు సంబంధించి క్రమబద్ధికరణ రుసుము వసూలు చేసి పట్టాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఇంటి పట్టాల పంపిణీ కోసం సేకరించిన 1039 ఎకరాల భూమి ఖాళీగా ఉన్నాయని వీటి ల్యాండ్ స్కెచ్ ఇంటి పట్టాల వారిగా సరిహద్దులతో వివరాలు ఇంటి నిర్మాణానికి అనుకూలత వంటి అంశాలపై నివేదిక అందించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు కేటాయింపులో పురోగతి ఉందని సిఎస్ అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 322 ఇండ్ల లబ్దిదారులకు ఎంపిక చేసి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశామని మరో 9వేల 411 డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఏప్రిల్ మొదటి వారం నాటికి పూర్తి చేయలన్నారు. పోడు భూముల పట్టాల పంపిణీ త్వరలో ప్రారంభం అవుతుందని పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సిఎస్ సూచించారు. అగ్ని ప్రమాదాల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. రానున్న వేసవి దృష్ట్యా జిల్లాలో సైతం అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాలో జన సంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో, పెద్ద అపార్ట్మెంట్, షాపింగ్ మాల్స్ ఫైర్ సెప్టి ఉండాలని అన్నారు. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు నిర్వహించు 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, 4లక్షల 94వేల 620 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని 6పేపర్లు పరీక్షలు ఉంటాయని ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని కాంపోజిట్ సైన్స్ పరీక్ష మాత్రం 9.30 నుండి 12.50 వరకు ఉంటుందని దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. తెలంగాణ హరితహారం కింద వచ్చే వేసవి కాలం మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో మొక్కలు నాటే స్థలాలను గుర్తించాలని తెలిపారు. వచ్చే సీజన్‌లో నాటే మొక్కలు స్థానికంగా నర్సరీ నుంచి సిద్ధం చేసుకోవాలని రాబోయే 3నెలల మొక్కల సంరక్షణకు ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలని సిఎస్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో వివిధ అంశాల పై జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి సమీక్షిస్తూ కంటి వెలుగు ప్రిస్క్రిప్షన్ కళ్ళదాల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలని ఆరోగ్య మహిళ కింద అందించే సేవలపై విస్తృత ప్రచారం కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 59 కింద పెండింగ్ ఉన్న రుసుము చెల్లిపులపై రెవెన్యూ అధికారులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అధనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, భాస్కర్‌రావు, డి.ఎఫ్.ఓ.రాంబాబు మున్సిపల్ కమీషనర్ కె.వి. రమణాచారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని కాలిందిని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధకారి డా.కొండల్‌రావు, జిల్లా ఇంటర్మీడియేట్ విద్య అధికారి దస్రు నాయక్, ఉద్యానవన శాఖ అధికారిణి సంగీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయసమ్మేళణాన్ని విజయవంతం చేయాలి


*నార్కట్‌పల్లి, మార్చి 24 ప్రభాతవార్త*



నేడు జువ్విగూడెంలో నిర్వహించనున్న 15 గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనకు, కార్యకర్తలలో నూతన ఉత్సాహం కలిగించడానికి మాజి ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి,జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య,గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి మరియు రాష్ట్ర స్థాయి , జిల్లా స్థాయి నాయకులు పాల్గొననున్న ఈ సమావేశాలకు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్, కోఆప్షన్ సభ్యుడు వాజిద్ అలీ, పనస వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి

*నార్కట్‌ఎఖిల్లి, మార్చి 24 ప్రభాతవార్త*



అనారోగ్యంతో బాధపడే నిరుపేదల పెన్నిధి ముఖ్యమంత్రి సమాయనిధి అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం కేతేపల్లి మండలానికి చెందిన మారయ్యకు మంజూరైన రూ. 2.5లక్షల ఎల్ఓసి చెక్కును శుక్రవరాం తన క్యాంపు కార్యాలయంలో అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న జీతాల సమస్యను పరిష్కరించాలని వినతి

*నార్కట్‌పల్లి, మార్చి 24 ప్రభాతవార్త*



పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయితీ కార్మికుల జీతాలను వెంటనే చెల్లించి వారి న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కమిటి అధ య్క్షుడు గోలి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఏర్పుల లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బిజెపి గ్రామ పంచాయితీ కార్మికుల పక్షాన పోరాటం మొదలు పెట్టిందని, వారి సమస్యల పరిష్కారం చూపే వరకు పోరాటం చేస్తామని, జీఓ నెం 60 ప్రకారం కార్మికుల జీతాలను పెంచి చెల్లించాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్, జిల్లాకార్యవర్గ సభ్యులు మల్లెబోయిన రమేశ్, బిజెవైఎం నడింపల్లి శ్రవణ్ కుమార్, మునుకుంట్ల గణేష్, పాలకూర రమేశ్, చిరుమర్తి వెంకన్న, తిరుమలేశ్ , గ్రామపంచాయితీ కార్మిక సంఘం అధ్యక్షుడు మంద యల్లయ్య, షకీల్, ఎలక్ట్రీషన్ వెంకన్న, మరియు మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

*శాలిగౌరారం, మార్చి 24 ప్రభాతవార్త*



మండలంలోని మాధవరం నుండి ఇటుకలపహాడ్ వరకు తన స్వంత నిధులు రూ. 3.50 కోట్లతో రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేసినందుకు గాను ఇటుకలపహాడ్ బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను శుక్రవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబటి అంజయ్య, అక్కెనపల్లి శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేషరాజుపల్లి వెంకన్న, శవుట సైదులు తదితరులు పాల్గొనా న్నరు.

## రాహుల్‌గాంధిపై అనర్హతవేటు తగదు

*నార్కట్‌పల్లి, మార్చి 24 ప్రభాతవార్త*

లోక్‌సభలో రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడంపై నిర్ణయం తీసుకోవడం ప్రశ్నించే గొంతుకను అణచివేయడమేనని ఇది సరైంది కాదని అక్కెనపల్లి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుజరాత్‌లోని సూరత్ కోర్టు పరువు నష్టం కేసు తీర్పు వెలువరించగానే ఈ చర్య తీసుకోవడం బాధాకరమని, ఇది ప్రతిపక్షా కుట్రఅని అన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

*నార్కట్‌పల్లి, మార్చి 24 ప్రభాతవార్త*

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో ఈ విద్యాసంవత్సరం నుండి యోగా అండ్ మెడిటేషన్ మూడు నెలల నిడివి గల కోర్సును ప్రారంభిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సులో భాగంగా యోగా, ప్రాణాయామం, క్రియ, బంధనాలు, తత్వశాస్త్రం, మానవ శరీరం, ధ్యానం తదితరు అంశాలపై బోధించనున్నారని, పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతీ ఒక్కరూ ఈ కోర్సులో చేరేందుకు అర్హులని, కోర్సు సంబంధించిన మిగతా వివరాలను ఎంజియు ఫిజికల్ డైరెక్టర్స్ డా॥ రమావత్ మురళి 9912858536, డా॥వై.శ్రీనివాస్ రెడ్డి 9951057263 లపై సంప్రదించాలని కోరారు.

## మొగిలిపాక మల్లికార్జున స్వామి నిర్మాణం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

*వలిగొండ ప్రభాతవార్త:*



మండలంలోని మొగిలిపాక గ్రామంలో నూతనంగా నిర్మించ తల పెట్టిన మల్లికార్జున స్వామి దేవాలయనీకి శుక్రవారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లికార్జున స్వామి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముద్దసాని శశికళరెడ్డి, మత్స్యగిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, యాదవ సంఘం సభ్యులు, గ్రామస్థులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు గొప్ప వరం

## ఎంపీపీ సుమతిపురుషోత్తం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 24:

సీఎం సహాయ నిది పేదలకు వరంలాంటిందని అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం అన్నారు. శుక్రవారం అనుముల మండలం పేరూరు గ్రామానికి చెందిన షేక్ రేష్మకి మంజూరైన 17 వేల రూపలయ విలువల గల సీఎంఅర్ఎఫ్ చెక్కును అనుముల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే సీఎం కేసీఅర్ లక్ష్యం అని ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు సీఎం కేసీఅర్ అమలు చేస్తున్నారని సీఎం కేసీగర్‌కు అండగా ఉండాలని కెఓరారు. కార్యక్రమంలో బీఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఉర్లగొండ వెంకటయ్య, ఎంపీటీసీ కొండా రమేష్, సర్పంచ్‌లు యడవల్లి సుధారాణినాగరాజు, కేతావత్ చంద్రకళకిరణ్‌నాయక్, మేడ వెంకట్‌రెడ్డి,



గానుల్ల వెంకటమ్మసోమిరెడ్డి, బిళ్లకంటి లక్ష్మమ్మశ్రీను, బూడిదస్వాతివిజయ్, ముసీలనం మైనార్టీ నాయకులు అబ్దుల్ హాలీం, మాతంగి కాశయ్య, అస్గర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. మార్చి 24:

దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పేదవాడికి స్పష్టమైన కంటిచూపు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఅర్ చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీ 5వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుత3 ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌ఫర్సన్ వెంపటి శంకరయ్యపార్వతమ్మ, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు,



మున్సిపాలిటీ కమీషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు, బీఅర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఅర్ఎస్ పార్టీ అనుబంధ మైనార్టీ కమిటీ ఎన్నిక

హాలియా, ప్రభాతవార్త. మార్చి 24:

హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజవర్గ మైనార్టీ గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్యే భగత్, గౌరవ సలహాదారులు షేక్ బషీర్‌ల అధ్వర్యంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులుగా షేక్ అబ్బాస్, జనరల్ సెక్రటరీగా షేక్ దస్తగిరి, ఉపాధ్యాక్షులుగా కాసీంలను నియమించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భగత్ వారికి అభినందలు తెలిపి, పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన ముస్లీం సోదరులకు శుభాకాంక్షలుత ఎలిపారు. అనంతరం మాలియా మసీద్‌లో మౌలిక సదూపయాల సమస్కయ ఉందని ముస్లీం మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బగత్ తన సొంత ఖర్చుతో మసీద్‌లో మౌలిక సుదపాయాల నిర్మాణం కోసం అర్థిక సహాయం అందజేఇస మసీద్ సౌకర్యాల నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరితగతని పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మజీద్ కమిటీ సభ్యులకు



సూచించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఐర్మన్ యడవల్లి మహేందర్‌రెడ్డి, సుభాని, అన్వర్, ఖాసీం, హైమద్ అలీ, అజ్గర్, షేక్ గౌస్, చాంద్‌పాషా, షబ్బీర్, సలీం, సయ్యద్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే అలోచణ అభినందనీయం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 24:

నిస్వార్థంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే అలోచన అభినందనీయమని అనుముల మండల విద్యాధికారి బాలునాయక్ అన్నారు. శుక్రవారం హాలియాలోని అకాంక్ష హైస్కూల్‌లో ఏకే పౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించిన ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టేబోయిన అనిల్‌కుమార్‌ను అభినందిచి నియోజ.కవర్గ వ్యాప్తంగా నిరుద్యోగ యువత కోసం బలహీన వర్గాల కోసం వివిధ సేవా కార్యక్రమాలతో అందరికి సహాయక సహాకారలు అందిస్తె అందరిని అకట్టుకోవడం సంతోషకరమన్నారు. మెగా జాబ్‌మేళాకు వివిధ మండలాల నుంచి 300 మందికిపైగా హాజరు కాగా 20 మందికి టాటా స్త్రైవు, ప్రీమియర్ హెల్త్ కేర్, శ్రీ విజయ బయే ఫర్టీలైజర్ కంపెనీ లిమిటెడ్ తదితర కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లు కంపెనీ ప్రతినిధులు



తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బాబురావునాయక్, పాఠశాల డైరెక్టర్ శ్రీను, ప్రిన్సిపాల్ మోదాల రవికుమార్, యాదవ సంఘం నాయకులు బూడిద గోవింద్, చిలుకల కాశీయాదవ్, బీఅర్ఎస్ నాయకులు ఇండ్ల అంజిబాబు, తుమ్మరకోటి రమేష్, కంపెనీ ప్రతినిధులు జగన్, అఖిల్, నరేష్, రాము, పౌండేషన్ సభ్యులు మన్నెవ కోటి, కొత్తపల్లి ప్రసాద్, మేకల శివయాదవ్, అనిల్, వంశీ, శేఖర్, ఖలీల్‌పాషా, యువకులు పాల్గొన్నారు.

# దశల వారీగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

చిట్యాల, మార్చి 24 ప్రభాతవార్త

సర్పంచ్‌లు తమ గ్రామాలను దశల వారీగా అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం జాతీయ పంచాయితీ అవార్డుల ప్రధానోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికైన 18 గ్రామపంచాయితీల సర్పంచ్‌లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులను, స్థానిక నాయకత్వాన్ని, ప్రజలను కలుపుకుంటూ వెళ్లి గ్రామాలను అభివృద్ధి చేయాల్సిన భాద్యత సర్పంచ్‌లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లాజర్, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసీ సుంకరి ధనమ్మ, వైస్ ఎంపిపి మర్ల అలివేలు రామిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచత అవార్డులకు ధరఖాస్తు అహ్వానం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 24:

హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచత 2013 అవార్డుల ఎంపికకు ఈనెల 20వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో ధఋఖాస్తు చేసుకోవాలని మున్సిపాలిటీ కమీషనర్ కె.వీరారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పారిశుధ్య, ఘనపదార్థాల నిర్వహాణలో ప్రతిభ చూపిన మహిళలకు, వ్యక్తిగత స్వయం సహాయ, చిన్న తరహా, సామాజిక మరుగుదొడ్ల నిర్వహాణ, సెప్టిక్ ట్యాంక్‌ల శుభ్రత, మమురుగునీటి శుద్ధీకరణ, తడిపొడి చెత్కతను సేకరించి వేరు చేయడం, పసొది చెత్తతో వినూత్న రీతిలో కళాకృత తయారీ, తడి చెత్తను ఎరువుగా మార్చి వినియోగండం చెత్త నుంచి సంద తయారీ స్వచతపై అవగాహన కల్పించడంతో పాటు సాంకేతిక నూతన అవిష్కరలు వంటి అశాల కింద కృషి చేస్తున్న మహిళలు అవార్డులకు అర్హులని, ఎంపికైన మహిళలకు జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యవరణ దినోతసవాన్ని పురస్కరించుకొని వేడెకకలలో అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

# సర్పంచ్‌లకు సన్మానం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 24:

కేంద్ర ప్రభత్వుం ప్రకటించిన జాతీయ పంచాయతీ రాజ్ పురస్కారాలు 2023 సంవత్సరం గాను అనుముల మండలంఒలోని 21 గామ్రీణ పంచాయతీలు 9 కేటగిరీలలో 27 పురస్కారాలు పొందినట్లు అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం తెలిపారు. ఈసందర్భఒంగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులను శుక్రవారం అనుముల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుమతిపురుషోత్తం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కొత్తపల్లి గ్రామ పంచాయతీకి 3 పురస్కారాలు వచ్చినట్లు సర్పంచ్ బూడిద స్వాతి, కార్యదర్శి రియాజ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవోల జి.లక్ష్మి, ఎంపీవో బత్తుల వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాల శ్రీ శ్రీ సీతారాచంద్రస్వామి భూమి కౌలు వేలం పాట

నూతనకల్, మార్చి 24, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన శ్రీశ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ భూములను అదే గ్రామానికి చెందిన అనంతుల రాజు నాలుగు లక్షల పదివేల రూపాయలకు పాట పాడి కౌలు హక్కులను తన సొంతం చేసుకున్నట్లు సర్పంచ్ పీఏసీఎస్ చైర్మన్ కనకటి సునీత వెంకన్న, ఆలయ కమిటీ చైర్మన్ కనకటి పల్ల వెంకన్నలు తెలిపారు. శుక్రవారం స్వామివారి భూములకు కౌలు వేలం పాట నిర్వహించగా అనంతుల రాజు ఈ కౌలు వేలం పాటను దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఉపసర్పంచ్ మన్యం రమేష్, గ్రామశాఖ అద్యక్షులు పెద్దింటి మధు, శంకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ మన్నె రేణుక

అర్వపల్లి, మార్చి 24, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని నాణ్య తండాలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు మాణిక్యం, ఉపసర్పంచ్ గుగులోతు రెడ్యానాయక్, డాక్టర్ మణిరత్నం, సీహెచ్ఓ చరణ్‌నాయక్, ఆప్తో మెట్రోషియన్ అత్మూరి వేణు, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఏఎన్ఎంలు ఆశ వర్కర్స్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ఇంటికి తెలుగుదేశం

<u>పెన్‌పహాడ్, మార్చి 24, ప్రభాతవార్త:</u>

ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి రాధిక, ఉమ్మడి జిల్లా పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు నాగేంద్ర నాయుడు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృష్ణ చెయ్యాలని పార్టీకి మంచి రోజులు రానున్నాయని ధీమా వ్యక్తం చేశారు. పూర్తిగా పార్టీ ఆదేనుసారం భారి ఎత్తున సభ్యత్వాలు నమోదుచేసి సూర్యాపేట నియోజకవర్గంలోని పెన్‌పహాడ్ మండలాన్ని ముందు వరసలో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు



శెట్టిపల్లి సైదులు, ప్రధాన కార్యదర్శి రాయిరాల వంశీ, ఉపాధ్యక్షులు షేక్ అలీ, నాయకులు శనగాని మల్లయ్య, ప్రవీణ్, ఉప్పుల సోమన్న, కుంచము శ్రీను, హుసేన్, సైదులు, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

<u>చిట్యాల, మార్చి 24 ప్రభాతవార్త</u>

చిట్యాల పట్టణంలో ఈ నెల 28న జరగబోయే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సమావేశాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. చిట్యాల మున్సిపాలిటీతో పాటు ఏడు గ్రామపంచాయితీల అధ్యక్ష, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, నాయకులు కొలను వెంకటేష్, సుంకరి యాదగిరి, కూరెళ్ల లింగస్వామి, కల్లూరి మల్లారెడ్డి, మర్ల రాంరెడ్డి, ఉప్పల్‌రెడ్డి, మెండే సైదులు, జిట్ట చంద్రకాంత్, గుండెబోయిన సైదులు, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, దాసరి నరసింహ, కాకులారం బొర్రరెడ్డి, వరకాంతం నరేందర్‌రెడ్డి, పోలపల్లి సత్యనారాయణ, గంట శ్రీనివాస్‌రెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, వివిధ



గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కోఆప్షన్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలి

<u>చిట్యాల రూరల్, మార్చి 24 ప్రభాతవార్త</u>

ఈ నెల 27న చిట్యాలకు చేరుకునే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల రూరల్ కార్యదర్శి ఆరూరి శ్రీనివాస్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని వెలిమినేడు గ్రామంలో జనచైతన్య యాత్ర పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 17న వరంగల్‌లో బయలుదేరిన జన చైతన్య యాత్ర ఖమ్మం జిల్లాలో పర్యటిస్తూ 27న నల్లగొండకు చేరుకుంటుందన్నారు. ఈ సభను ప్రజలు, కార్మికులు, ప్రజాతంత్రవాదులు, ప్రజాసంఘాలు కలిపి జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా జనచైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కత్తుల



లింగస్వామి, ఎంపిటిసి దేశబోయిన స్వరూపా, సుర్కంటి రాంరెడ్డి, పాపిరెడ్డి, ఆరూరి శంభయ్య, దేశబోయిన నర్సింహ, లచ్చిరెడ్డి, రాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి

<u>చిట్యాల రూరల్, మార్చి 24 ప్రభాతవార్త</u>

ప్రతి ఒక్కరు పోషక విలువలు కలిగిన సమతుల ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని అంగన్‌వాడీ టీచర్ ధనమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉరుమడ్ల అంగన్‌వాడీ కేంద్రం -3లో జాతీయ పోషణ పక్షం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి తల్లి ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం రూపుదిద్దుకుంటుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు అందించే బాలామృతంతో పాటు చిరుధాన్యాలతో చేసిన వంటకాలను తినిపించడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2023ను చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం జరిగిందన్నారు. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడంతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. చిరుధాన్యాల ద్వారా మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వంటి అనేక రకాల వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తంగడపల్లి ఉన్నత పాఠశాలలో దివీస్ మెగా వైద్య శిబిరం

<u>చౌటుప్పల్, మార్చి 24 ప్రభాతవార్త</u>



జుప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్లు ఆలె నాగరాజు, బాలరాజుగౌడ్‌లు అన్నారు. తంగడపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల కోసం దివీస్ యాజమాన్యం శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥శశిధర్ ఆధ్వర్యంలో వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి దివీస్ యాజమాన్యం సమకూర్చిన మందులు, హార్లెక్స్, నోటు పుస్తకాలను వాటర్ బాటిల్స్, షూజ్, సాక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోటె సత్తయ్య, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

<u>నూతనకల్, మార్చి 24, ప్రభాతవార్త:</u>



మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన బింగి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి మండల కాంగ్రెస్ నాయకులు ఇమ్మారెడ్డి రాజబహదూర్ రెడ్డి ఆర్థిక సహాయంతో 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పసుల అశోక్‌యాదవ్, నాయకులు పసుల సుధాకర్, ఇరుగు వీరస్వామి, ఇరుగు వెంకన్న, షేక్ పాషా, అనంతుల మహేష్, లింగాల సతీష్, కుటుంబ సభ్యులు బింగి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్య యాత్రను జయప్రదం చేద్దాం: నెమ్మాది వెంకటేశ్వర్లు

<u>పెన్‌పహాడ్, మార్చి 24, ప్రభాతవార్త:</u>

బీజేపీ మతన్మోద, కార్పొరేట్ అనుకూల విదానాలకు వ్యతిరేకంగా ప్రజా సంక్షేమం, మత సామరస్యం ప్రజా స్వామ్యం సామాజిక న్యాయం కొరకు సీపీఎం ఆధ్వర్యంలో జరిగే జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో మండల కమిటీ సమావేశం కొండమీద రాములు అధ్యక్షతన నిర్వహించగా పాల్గొని మాట్లాడారు. సీపీఎం రాష్ట్ర జన చైతన్య యాత్ర రేపు కోదాడ పట్టణానికి చేరుకుంటుందని ఈ యాత్రకు సూర్యాపేటకు వేలాది మంది సీపీఎం కార్యకర్తలు స్వాగతం పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్సయ్య, మడ్డి అంజిబాబు, గుంజా వెంకటేశ్వర్లు, ఆడివయ్య, గుర్రం గోపాల్‌రెడ్డి, ఇరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్‌కు ఘనస్వాగతం పలికిన గిరిజనులు



<u>పెన్‌పహాడ్, మార్చి 24, ప్రభాతవార్త:</u>

మండలంలో ఈ నెల 17 నుండి కొనసాగుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో మహాపాదయాత్ర శుక్రవారం అనిరెడ్డిగూడెం నుండి గూడెపు కుంట తండా, నూర్జాన్ పేట వరకు కొనసాగగా గిరిజనులు పటేల్ రమేష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. కాగా పాదయాత్రకు హాజరైన ప్రజలను ఉద్దేశించి రమేష్‌రెడ్డి ప్రసంగించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితోనే ఈ యాత్ర చేపట్టినని అన్నారు. మీ దయతో రెండు సార్లు గెలిచిన మంత్రి జగదీష్‌రెడ్డికి, సూర్యాపేట నియోజకవర్గంలో గ్రామాలు ఎక్కడ ఉన్నవో, తండాలు ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందని ఏద్దేవా చేశారు. సాధించుకున్న తెలంగాణలో మన కలలు నెరవేరుతాయని ఆశించామని కానీ మాయ మాటలతో గద్దెనెక్కిన కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి ఆస్తులు కూడబెట్టుకుంటున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు పవన్, నాగరాజు, మాజీ ఎంపీటీసీ దుబ్లానాయక్, నాయకులు ముదిరెడ్డి యల్లారెడ్డి, యాట ఉపేందర్, కుందూరి వెంకట్‌రెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతల స్ఫూర్తితో గ్రామాలాభివృద్ధికి పాటుపడాలి

## -జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మిర్యాలగూడ రూరల్, మార్చి 24 (ప్రభాతవార్త)

అవార్డుల గ్రహీతల స్ఫూర్తితో గ్రామాలాభివృద్ధికి పాటుపడాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయత్‌సతత్ వికాస్ పురస్కార్ పథకం 2021-22లో జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికైన మండలంలోని శ్రీనివాస్‌నగర్, దీరావత్‌తండా, యాద్గార్‌పల్లి, కుర్యతండా, రాయినిపాలెం, లక్ష్మీపురం, వెంకటాద్రిపాలెం, వాటర్‌ట్యాంక్‌తండా, కుంటకిందితండాలలో నిర్దేశించిన 9 అంశాలపై ఇటీవల చేపట్టిన సర్వేలో అయా విభాగాలో ప్రతిభకనబరిచిన గ్రామాలను ఎంపిక చేసుకొని అవార్డులు ప్రధానం చేసినట్లు తెలిపారు. ఎంపికైన గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు బోగవెల్లి వెంకటరమణచౌదరి, అనిత, దీరావత్ వెంకట్రానాయక్, శివ, దుండిగాల యాదమ్మ, విజయ్‌కుమార్, పోలగాని సౌజన్య, రావు భవాని, ధనావత్ సూర్య, తరీ జేసిక, బారెడ్డి అశోక్‌రెడ్డి, సోమిరెడ్డి రవీందర్‌రెడ్డి, తేజావత్ సావిత్రి, సురేష్‌బాబు, పాతకోటి మంగమ్మ, టంగుటూరి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రామయ్యలకు సన్మానం చేసి మెమోంటోలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ పంచాయతీ అవార్డుల కొరకు ప్రభుత్వం నిర్దేశించిన 9అంశాలలో మొత్తం అంశాలలో చక్కటి ప్రతిభకనబరిచి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో స్థానిక సర్పంచ్ వెంకటరమణచౌదరి(బాబి) కృషి అభినందనీయమన్నారు. ఆ గ్రామాన్ని ఉత్తమ ఆదర్శ గ్రామంగా జాతీయస్థాయిలో ఎంపిక చేసేందుకు సహకరిసాన్నారు. అభివృద్ధిలో పోటీపడి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని, గ్రామాల మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో పాటు అధికారుల సహకారం అభినందనీయమని, వారి కృషితోనే గ్రామాభివృద్ధిని సాధించినట్లు సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి,ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, సర్పంచులు వలసాని పద్మఅర్జున్, కాంతమ్మసైదానాయక్, ఎంపిటిసిలు సుజాత, ధర్మనాయక్, ఇంచార్జి ఎంపిఓ మాధవరెడ్డి, ఇంచార్జి ఎపిఓ కళావతి, పంచాయతీ కార్యదర్శులు చందర్‌నాయక్, పాక రాజశేఖర్, పుల్లారెడ్డి, టిఎలు రాజేశ్వరి, రేణుక, అండాలు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలాభివృద్ధిలో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి: ఎమ్మెల్యే భగత్



త్రిపురారం, మార్చి 24 (ప్రభాతవార్త)

గ్రామాల సత్వర, సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలాభివృద్ధిలో పోటీతత్వంతో పనిచేయాలని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించిన దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతక్ వికాస్ పురస్కార్ పథకం 2021-22 కింద అందించే జాతీయ పంచాయతీ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జాతీయ అవార్డు కోసం నిర్దేశించిన పచ్చదనం-పరిశుభ్రత, జీవనోపాధులు, నీటి సరఫరా, సుపరిపాలన తదితర 9అంశాలలో మండలంలోని 32 గ్రామపంచాయతీలలో 15 గ్రామపంచాయతీలు అయా విభాగాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డు పొందినట్లు తెలిపారు. త్రిపురారం, కొణతాలపల్లి, అప్పలమ్మగూడెం, అల్వలపాడ్, చెన్నాయిపాలెం, మాటూర్, రాజేంద్రనగర్, బాబుసాయిపేట, మర్రిగూడెం, నీలాయిగూడెం, సత్యనారాయణపురం, పెద్దదేవులపల్లి గ్రామాలలో అవార్డులు పొందిన వారి స్ఫూర్తితో మిగిలిన గ్రామాలు అందరి సమన్వయ సహకారంతో పారదర్శకంగా సేవాదృక్పధంతో గ్రామాలాభివృద్ధికి పనిచేయాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో నిధుల వినియోగం, ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టేందుకు గ్రామ సభలు వేదికగా ప్రజల భాగస్వామ్యం ముఖ్యమన్నారు. అనంతరం అవార్డు గ్రహీతలు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అర్.వెంకటేశ్వర్లు, నామా రాజు, జాఫర్, గుండ్లపల్లి సునిత, రాధిక, సుశీల్‌నాయక్, అనూష, జొన్నలగడ్డ వెంకటరెడ్డి, మదన్‌మోహన్, ధనావత్ లలిత, అవినాష్, బాలి పద్మ, అరుణ, కలగాని శ్రవణ్, శ్రీనివాస్, మద్దూరి శ్రీనివాస్, మంగమ్మ,చెవుల రామయ్యయాదవ్, అశోక్, నగారా గౌతమి, జ్యోతిలను సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ధనావత్ భారతి, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు,ఎఎంసి చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ అలివేలుమంగమ్మ, వైస్ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, ఎంపిఓ దూపాటి బిక్షంరాజు తదితరులు పాల్గొన్నారు.


# రుణ వసూళ్లలో అలసత్వం వహించవద్దు

త్రిపురారం, మార్చి 24 (ప్రభాతవార్త)

స్వయం సహాయక సంఘాల స్వయం ఉపాధి, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న బ్యాంక్ లింకేజి, స్త్రీ నిధి రుణ వసూళ్లలో అలసత్వం వహించవద్దని జిల్లా మేనేజర్ అనంతకిశోర్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల సమాఖ్య అధ్వర్యంలో మండలంలోని రుణాల బకాయిల వసూళ్లకు మూడు బృందాలతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 216 సంఘాలు రూ.1.24కోట్ల స్త్రీ నిధి రుణాలు, 113 సంఘాలు రూ.1.2కోట్ల బ్యాంక్ లింకేజి రుణాలు బకాయిలు ఉన్నాయని, వాటి వసూళ్ల కొరకు మండల సమాఖ్య అధ్వర్యంలో బకాయిల వసూళ్ల కొరకు అయా సంఘాల వారిని కలిసి ఈనెలాఖరిగా రుణబకాయిల చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పడిశెల మంగమ్మ, ఎపిఎం అశోక్‌కుమార్, స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, మార్కెటింగ్ సిఆర్‌పి రేణుక, సిసిలు దేవ్‌సింగ్, మురళి, హేమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న భీమా దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

మిర్యాలగూడ అర్బన్, మార్చి 24 (ప్రభాతవార్త)



అసంఘటితరంగ కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం కార్మికశాఖ ద్వారా అందిస్తున్న భీమా సొమ్ము పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సిఐటియూ పట్టణ అధ్యక్షులు మల్లు గౌతమ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం భవన నిర్మాణ కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కొరకు సిఐటియు అనుబంధ సంఘం భవాని బిల్డింగ్ తాపీ సెంట్రింగ్ వడ్డెర వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో కార్మికశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాధిత కార్మికుల కుటుంబానికి పదిలక్షల నష్టపరిహారంతో పాటు భవన నిర్మాణ సెస్‌ను ఇతర రంగాలకు మళ్లించకుండా వారి సంక్షేమానికి ఖర్చు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంమూర్తి, లక్ష్మయ్య, కేశవులు, మహేందర్‌రెడ్డి, జె.రాజు, ఇన్నయ్య, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌వోసి చెక్కు అందజేత

చిట్యాల, మార్చి 24 (ప్రభాతవార్త)

మున్సిపాలిటీలోని 9వ వార్డుకు చెందిన దేశగోని సహస్రకు గుండె చికిత్స కోసం నిమ్స్‌లో చేరింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేనందున స్థానిక ఎమ్మెల్యేకు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య తెలియపరిచారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పందించి రూ. 2.50 లక్షల విలువ చేసే ఎల్‌వోసి మంజూరు చేయించారు. అట్టి చెక్కును ఎంపీడీవో కార్యాలయం వద్ద సహస్ర కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి జిట్టా చంద్రకాంత్, దాసరి నరసింహ తదితరులు ఉన్నారు.

# బండి సంజయ్ చేపట్టిన మహా ధర్నాకు తరలి రండి



బీబీనగర్, మార్చి 24 (ప్రభాతవార్త)

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద శనివారం చేపట్టిన మహా ధర్నాకు అధిక సంఖ్యలో బిజెపి శ్రేణులు తరలి రావాలని బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి కోరారు. శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన యుపిఎస్సీ పేపర్ లీకేజీలో పాత్ర ఉన్న కేటిఆర్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలన్నారు. నిరుద్యోగులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున పరిహారం అందించాలన్నారు. పేపర్ లీకేజీ ఘటనపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, సుధాకర్‌గౌడ్, రంగారెడ్డి తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందజ : ఎంపిపి సుధాకర్‌గౌడ్

బీబీనగర్, మార్చి 24 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో కొత్త పొంతలు తొక్కుతూ దేశంలోనే రాష్ట్రం అభివృద్ధిలో ముందజలో ఉందని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ పంచాయతీ పురస్కారాల ప్రధానోత్సవంలో ఆయన పాల్గొని ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల నుంచి 36,667 గ్రామ పంచాయతీలు పోటీ పడగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12,679 పంచాయతీలకు గాను 9,778 గ్రామ పంచాయతీలు జాతీయ పురస్కారాల కోసం పోటీ పడ్డాయన్నారు. అంటే దేవంలోనే సుమారు 30 శాతం తెలంగాణ నుంచి పోటీ పడటం తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అభివృద్ధిలో ముందజలో ఉందనడానికి నిదర్శనమన్నారు. మండల వ్యాప్తంగా 34 గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు కష్టపడి పనిచేస్తున్నారన్నారు. అభివృద్ధి పథంలో ప్రతి గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లాలని, అవార్డులు పొందిన గ్రామాల సర్పంచులు, కార్యదర్శిలు, ఎంపిటిసిలకు మెమొంటో, ప్రశంసా పత్రాలను అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి సుధాకర్‌గౌడ్ మూడు పాటలు పాడి సభికులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీవాణి, ఎంపిఓ దినకర్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

## -జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ క్రైం, మార్చి 24 ప్రభాతవార్త*

పౌరసరఫరాలశాఖకు బియ్యం సేకరణలో భాగంగా కస్టమ్‌మిల్లింగ్ రైస్(సిఎంఆర్) లక్ష్యాలను ఈనెలాఖరి లోగా పూర్తి చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లర్స్ నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ మిల్లర్లు 2021-22 రబీసీజన్‌కు నిర్దేశించిన పెండింగ్ సిఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సిఐకి అందజేయాలన్నారు. అనంతరం ఎఫ్‌సిఐ గోదాములను సందర్శించి సిఎంఆర్ బియ్యం తీసుకోవడంలో అధికారులు సహకరించాలన్నారు. గత రబీ సీజన్‌కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 91శాతం, మిర్యాలగూడకు 92శాతం సిఎంఆర్‌లో బియ్య సేకరణ జరిగిందని, మొత్తం 7684 ఎసికెల బియ్యం ఎఫ్‌సిఐకి రావాల్సి ఉండగా 6990 ఎసికెల బియ్యం మాత్రమే వచ్చిందన్నారు. బియ్యం సేకరణను పాదర్శకంగా చేపట్టి లక్ష్యాలను పూర్తి



చేయాలని అదేశించారు. అయన వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వర్‌రావు, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య, పౌరసరఫరాల నాయబ్ తహశీల్దార్ రామకృష్ణారెడ్డి , సిఎస్ అర్ఐ ఠాగూర్ సురేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితి అవార్డుల పంపిణి

## సర్పంచ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

*చండూరు,24మార్చి,ప్రభాతవార్త:*

జాతీయ పంచాయితి అవార్డు2021-22 మండల స్థాయి అవార్డుల పంపిణి మునుగోడులో శుక్రవారం జరిగింది. ఇందులో భాగంగా బంగారుగడ్డ గ్రామం 9 విభాగాలలో పోటీ పడగా 4ప్రథమ, 5తృతీయ బహుమతులను గెలుచుకుంది. బహుమతులను మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మహుమతులను అందజేశారు. అవార్డుల ప్రధానం సందర్భంగా ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి , బంగారుగడ్డ పాలకవర్గ సభ్యులు సర్పంచ్ పల్లె వెంకటేశం, ఉప సర్పంచ్ అరుణ శేఖర్, కార్యదర్శి ఏ.కోటి తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్‌ను సన్మానించిన ఎమ్మెల్యేఅవార్డుల ప్రధానోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కస్తాల





గ్రామ పంచాయితీ సర్పంచ్ మెందు ద్రౌపతమ్మ వెంకట్‌రెడ్డిని , కార్యదర్శి పార్వతమ్మను ఎమ్మెల్యే శాలువాలతోళీఘనంగా సన్మానించారు.

## గ్రామ పంచాయితీల అభివృద్దే లక్ష్యం

### ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*చింతపల్లి,24మార్చి,ప్రభాతవార్త:*

గ్రామ పంచాయితీల అభివృద్దే లక్ష్యం అని , గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పంచాయితీ అవార్డుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎంపికైన 24గ్రామ పంచాయితిలకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల ముఖ చిత్రాలు మార్చివేసిందని గ్రామ పంచాయితీలకు నెలనెలా నిధులు మంజూరు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. నేడు గ్రామాలు పట్టణాలకు



ధీటుగా అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్,చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, మండల సర్పంచులు , ఎంపిడివో రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*దేవరకొండ,24మార్చి,ప్రభాతవార్త:*

గ్రామ పంచాయితీ కార్మికులు , సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ,పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర పిలుపుమేరకు దేవరకొండ పట్టణ ధళిత మోర్చా ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధళిత మోర్చా నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ అంకురి నరసింహ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 40వేల మంది పంచాయితి కార్మికులుగా, కారోబార్ ,బిల్ కలెక్టర్‌గా తదితర విధులు నిర్వహిస్తున్నారని , వీరిలో అత్యధికంగా దళితులు,గిరిజనులు , బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని అన్నారు. జివో 60ని వర్తింపజేస్తూ, వారికి వేతనాలు పెంచాలని ,అదేవిదంగా డబుల్ బెడ్‌రూం,భీమా సౌకర్యం కల్పించాలని, గత 5నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం సకాలంలో వేతనాలు అందించడంలో విఫలం చెందిదని అన్నారు.ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ,లేనిపక్షంలో బిజెపి ఆధ్వరనయంలో ఆంధోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతం ఎంపిడివో ఆర్‌కె.శర్మకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ధళితమోర్చా నాయకులు దర్శనం శ్రీను, మాతంగి ప్రేమ్ కుమార్, బిజెపి జిల్లా కార్యదర్శి చెన్నమోని రాములు,



ఎస్సీ మోర్చా పార్లమెంట్ జోనల్ ఇన్చార్జ్ వస్కుల సుదాకర్, గుండాల అంజయ్యా, పబ్బు సైదులు, పగిళ్ల సాగర్, జిల్లా బాస్కర్, సహదేవ్,రెడ్డి శంకర్,తిరుపతి గౌడ్, ఎర్ర భిక్షపతి, మొల్లసాయి, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీల దిమ్మెలను తొలగించాలని వినతి

*బీబీనగర్, మార్చి 24 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ముందు గల కాంగ్రెస్, టిడిపి పార్టీలకు చెందిన జెండా దిమ్మెలను తొలగించాలని సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, కార్యదర్శి కె.అలివేలుకు శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అద్యక్షులు చిన్నగల్ల నరేందర్, చిన్నగల్ల అశోక్, కాడిగల్ల భూపాల్, శివగల్ల ధనరాజ్, చిక్కగూడెం గణేష్, కర్రావుల శ్రీనివాస్, నర్సింగ్‌రావు, మోత్కుపల్లి దుర్గా ప్రసాద్, గోపి లక్ష్మణ్, మంద భాస్కర్, బొడ్డు భాస్కర్, బాబురావు, శ్రీరాములు, ఆనంద్, లింగస్వామి, బాబు, శివ తదితరులున్నారు.

## చిమిర్యాల గ్రామానికి నేషనల్ గ్రామ పంచాయతీ అవార్డు

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 24 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామ పంచాయతీకి నేషనల్ గ్రామ పంచాయతీ అవార్డు -2023 అవార్డుకు ఎంపిక కాగా శుక్రవారం మునుగోడులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా సర్పంచు దోనూరి జైపాల్‌రెడ్డి, ఎంపిటిసి దోనూరి శ్రావణి జైపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మమతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులున్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 24 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వం తలపెట్టిన జయంతి వేడుకల్లో శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల కోసం చేసిన సేవలు స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చాలన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలోనే సేవాలాల్ ఆశయాలను సాధించుకోవడం సాద్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సర్పంచు సికిలమెట్ల శ్రీహరి, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపిటిసి బచ్చనగోని గాలయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సింగిల్‌విండో డైరెక్టర్లు తదితరులున్నారు.

## స్త్రీ నిధి బకాయిలు రికవరీ చేయాలి: మున్సిపల్ చైర్మన్ భార్గవ్

*మిర్యాలగూడ క్రైం, మార్చి 24 ప్రభాతవార్త*



ఈనెలాఖరు కి స్త్రీ నిధి బకాయిలన్నీ అరీ ్వలు వసూలు చేయాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శుక్రవారం ఎస్ఎల్ఎఫ్ వారీగా రిసోర్స్ పర సన్స్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రజతి రోజు ఎస్ఎల్ఎఫ్ వారీగా సమావేశాలు నిర్వహించి మొత్తం బకాయిలు రికవరీ చేయాలని, చెల్లి ంచిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, స్త్రీనిధి మేనేజర్ సుధాకర్, టిఎంసి బక ్కయ్య, సిఓలు మామిడాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరుతలు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడతో ఆరోగ్యానికి సహకారం

**గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేత**

**చిరుధాన్యాల ప్రాముఖ్యతపై వివరణ**

**ఎలాంటి ఆహారం తీసుకోవాలనే విషయాలపై అవగాహన**

ప్రభాతవార్త-నల్లగొండ

ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరి. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతో ముఖ్యం. పౌష్టికాహారం తీసుకోవడంతో గర్భిణులు, పుట్టబోయే బిడ్డ, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారు. పోషకాహారం లోపిస్తే పలు రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. సమతుల ఆహార లోపంతో అనారోగ్యానికి గురై మరణాలు సంభవించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం, నిరక్షరాస్యత, అవగాహన లోపంతో గర్భిణులు, చిన్నారులు, బాలింతలు సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల అనేక రుగ్మతులకు గురవుతున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాలు కలిగిన ఆహారం అందించడమే కాకుండా ఎలాంటి ఆహారం తీసుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించే విధంగా జిల్లా వ్యాప్తంగా మార్చి 20 నుంచి ఏప్రిల్ 3వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన పౌష్టికాహారంతో పాటు చిరుధాన్యాల ప్రాముఖ్యత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.

**మానసిక ఎదుగుదుల, వ్యాధి నిరోధకశక్తి పెంపు...**

పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో మానసిక ఎదుగుదల బాగుండటంతో పాటు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. బుద్ధి మాంద్యం, మృత శిశువుల జననం, పిల్లల మరణాలు, పురుటి నొప్పుల మరణాలు నివారించవచ్చు. పిల్లలు ఏకాగ్రత కలిగి చురుగ్గా ఉంటారు. చిన్నారులు పెరిగే కొద్ది శిశువుకు ఇచ్చే ఆహారం మెత్తగా సులభంగా తినేలా ఉండాలి. ఇంట్లో వినియోగించే బియ్యం, గోదుమలు, జొన్నలు, సజ్జలులాంటి ధాన్యాలు, పెసర, శనగ, పుట్నాలు తదితర పప్పు దినుసులు, వేరేశనగ, నువ్వులు, చక్కెర, బెల్లం తదితర వాటితో అదనపు ఆహార పదార్థాలను తయారుచేసి అందించడం వలన పోషకాలు సమృద్ధిగా అందుతాయి. పోషణ్ పక్వాడలో భాగంగా రోజుకో కార్యక్రమం..

పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు, అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఆరోగ్యకరమైన అంశాలపై 15రోజులపాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. చిరుధాన్యాలతో కలిగే లాభాలు, పరిసరాల పరిశుభ్రత, పోషకాహార అవగాహన, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించడంతోపాటు రక్తహీనత కలిగే నష్టాలు, కిషోర బాలికలకు అవగాహన సదస్సు తదితర కార్యక్రమాలను చేపట్టనున్నారు. చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణులు, బాలింతలను అంగన్‌వాడీ కేంద్రాలకు పిలిపించి పౌష్టికాహారం తయారు చేయాల్సిన విధానంపై అవగాహన కల్పించడం, చేతుల శుభ్రత, తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించనున్నారు. వయసుకు తగిన ఎత్తు, బరువులేని పిల్లలను గుర్తించి నివారణకు చర్యలు



తీసుకోవడం వంటి కార్యక్రమాలను చేపడతారు. సద్వినియోగం చేసుకోవాలి..పోషణ్ పక్వాడ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా చిరుధాన్యాల వల్ల కలిగే లాభాలు, పౌష్టికాహారం తీసుకోవడం, తయారుచేయడం తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నాం. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత తదితర వాటిపై చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణులు, బాలింతలను అంగన్‌వాడీ కేంద్రాలకు పిలిపించి అవగాహన కల్పిస్తాం. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ అధికారులు చెబుతున్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయితీలకు జాతీయ అవార్డుల ప్రధానం

మాడుగులపల్లి, మార్చి 24 ప్రభాతవార్త

2021-22 సంవత్సరానికిగాను ఉత్తమ పంచాయితీలుగా గుర్తించబడిన గ్రామ పంచాయితీలకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులను శాలువా కప్పిన సన్మానించారు. అనంతరం అవార్డుల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపిపి పుట్టల సునతీ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధన, ఎంపిడిఓ అజ్మీరా దేవిక, ఎంపిఓ సంగీతతో పాటు ఉత్తమ పంచాయితీ అవార్డు గ్రహీతలు, గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వివిధశాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధీన్ దయాళ్ జాతీయ పంచాయితీ అవార్డుల ప్రధానోత్సవం

మాడుగులపల్లి, మార్చి 24 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాడుగులపల్లి మండలంలోని అగా మోత్కూరు, గుర్రప్‌గూడెం, పోరెడ్డిగూడెం, పాములపహాడ్, తోపుచర్ల గ్రామ పంచాయితీలు దీన్‌దయాళ్ పంచాయితీలు అవార్డు పొందాయి. శుక్రవారం మాడుగులపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోకల శ్రీవిద్యారాజు, జడ్‌పి కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ మోసిన్ అలీ అవార్డు గ్రహీతలు, గ్రామ పంచాయితీ సర్పంచులు ఆగా అబ్జాల్, కర్ర వనమ్మ, పోరెడ్డి కోటిరెడ్డి, యాతం లక్ష్మీ, మంగ యాదగిరిలను శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో విద్యుత్ సౌదాలో 327 నాయకులు

రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ విద్యుత్, ఉద్యోగుల సమస్యల సాధనకై ఛలో హైదరాబాద్ విద్యుత్ సౌదాకు బయలుదేరి వెళ్లి ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండిఆయ ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, రీజనల్ ప్రెసిడెంట్ మోత్కూరి ఐలయ్య, రీజినల్ సెక్రెటరీ, కుసంగి శ్రీనివాస్, డివిజన్ ప్రెసిడెంట్, సుంకు సతీష్‌రెడ్డి, సెక్రటరీ, గ్యార నర్సింగరావు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఇంజ మహేష్, ఆలేరు సబ్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగారంలో చేతి కర్రల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



ఆరుట్ల కమలాదేవి రామచంద్రరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం సింగారం గ్రామంలో శుక్రవారం ఆరుట్ల రామచంద్రారెడ్డి కోడలు సుశీల ఆధ్వర్యంలో చేతి కర్రల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ కర్ల కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సింగారం గ్రామంలో చేతి కర్రల పంపిణీ చేపట్టడం మాకు సంతోషకరం, మరిన్ని ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ గడిల నరసింహులు, భీమనపల్లి యాదగిరి, పారుపల్లి చంద్రారెడ్డి, కనిగుల బుచ్చయ్య, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ఉత్తమ గ్రామపంచాయతీ ప్రతినిధులకు అవార్డులతో సత్కారం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ పురస్కార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల స్థాయి పంచాయతీ పురస్కార కార్యక్రమం ఎంపీపీ శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 23 గ్రామపంచాయతీల నుండి వివిధ పంచాయతీ పురస్కారాలకు ఎన్నికైన 16 గ్రామ పంచాయతీల సర్పంచ్, ఎంపీటీసీ, కార్యదర్శులను అవార్డు ప్రశంసా పత్రాలను ఎంపీపీ అందజేశారు. ఈ కార్యక్రమంకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ అధ్యక్షత వహించారు. ఎంపీడీవో, ఎంపీఓ పాల్గొన్నారు.

## న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామల ప్రజల పరి పాలన సౌలభ్యం మేం కు గెజి ట్ను విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం 227వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. ఉపసర్పంచ్ గంజిపాడు చల్లురి చిన్న పోచయ్య, బల్ల మురలి, శ్యామల భాస్కర్, కటకం శ్రీనివాస్, బెల్ల నరాహరి, కలకుంట్ల కొమురయ్య, గోళి కిరణ్, బొమ్మ నరేష్, కటకం నగేష్, కటకం గణేష్, గోట్టిపాముల శ్రీనివాస్, గుర్రం సిద్ధిరాములు, కుందనపల్లి రాజు, లెల్లెపటి పాపిరెడ్డి, బందెల యాదగిరి, ఎదునూరి ప్రభకర్, లెల్లపాటి నర్సిరెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, ఎస్‌కే.హుసేన్, తాటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జెఏసీ) అఖిల పక్షల నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పడాల శ్రీనివాస్ ఆర్థిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త పెద్దోళ్ల బాబు తల్లి పద్దోళ్ల సిద్ధమ్మ అనారోగ్యంతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ శుక్రవారం పేద కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం బీజేపీ కార్యకర్తల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాయకోటి రాజు, గ్రామ ఉపసర్పంచ్ కడగాళ్ల స్వామి, వార్డు సభ్యులు మార్కా శివ, జెన్నే సిద్ధులు, పోచంగాళ్ల అశోక్, మల్లేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుర్రారం అంగన్వాడీ సెంటర్‌లో పోషన్ పక్వడా కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:



కుర్రారం అంగన్వాడీ సెంటర్‌లో శుక్రవారం సభలో భాగంగా పోషణ్ పక్వాడ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యత రాగి జొన్నలతో తాటి బెల్లంతో జావా చేయించి తల్లులకు వివరించడం జరిగింది. రక్తహీనత బేటి బచావో బేటి పడావో, కిశోర బాలికల అవగాహన పోషణ అభియాన్ ప్రతిజ్ఞ ప్రాముఖ్యత వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ, సూపర్వైజర్ అండాలు స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్ స్వప్న, గర్భిణీ బాలింతలు, తల్లులు, కిశోర్ బాలికలు హాజరైయ్యారు

# తొండలో ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన

తిరుమలగిరి 24 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో ఆయుష్మాన్ భారత్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య మాటాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో అవినీతి అంతు లేకుండా పోయిందని ఇప్పటి వరకు గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి కూడా ఇవ్వలేదని పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చెందుతుందన్నారు. మద్యం కేసులో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ చుట్టూ విహార యాత్రలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తే కేంద్రం ముందుకొచ్చి ఆయుష్మాన్ భారత్‌ను ప్రవేశపెట్టి ఆదుకుంటుందన్నారు. రైతులకు పంట భీమా అమలు చేయకపోవడం వల్ల వేలాది మంది రైతులు రోడ్డున పడ్డారని ఆయన తెలిపారు. విపత్తు నివారణ నిధులు గత ఏడు సంవత్సరాలుగా ఇతర అవసరాలకు వాడుకోని ప్రజలను వంచిస్తున్నారని తెలిపారు. ఉద్యోగం కోసం నిరుద్యోగులతో ఆటలాడుకున్నారని పేపర్ లీకేజిలో ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రజలు ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ కెవైసి చేసుకోని హెల్త్ కార్డు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పాక రవికుమార్, కూరకుల వెంకన్న దీనదయాల్, బంగారు స్వామి, మూల వెంకట్‌రెడ్డి, కొండ సోమయ్య, భూతం రవి, కన్నెబోయిన సోమయ్య, వేల్పుల వెంకన్న, హరిష్, సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గుండెపురిలో శివాలయానికి భూమి పూజ

తిరుమలగిరి 24 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నూతన శివాలయం నిర్మాణానికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో 10 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్ల శంకుస్థాపన, 10 లక్షలతో పల్లె ప్రకృతి వనం, 21 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఆ గ్రామ సర్పంచ్ రేణుక, ఎంపిటిసి జమిలాల్, వైస్ ఎంపిపి బొడ్డు సుజాత, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, పాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ ర్యాలీ

తిరుమలగిరి 24 ప్రభాతవార్త



ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి ఆధ్వర్యంలో మండల పరిధిలోని చింతలకుంట తండా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ దేశ ప్రజలు అందరూ టి.బి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని 2025 నాటికి భారతదేశంలో టి.బి వ్యాధి పూర్తిగా నిర్మూ లించాలని కుటుంబ సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది పనిచేయాలని వారికి ప్రజలు సహకరించాలని కోరారు. టి.బి లక్షణాలు ఉంటే మీ పరిధిలోని ఆశా కార్యకర్తలను ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి మందులు వాడి ఈ జబ్బు నుండి పూర్తిగా విముక్తి పొందవచ్చునని తెలిపారు. అదేవిధంగా మండలంలో క్షయ వ్యాధి గురించి సర్వే చేసి క్షయ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరికి మందులు ఇచ్చి క్షయ వ్యాధిని నిర్మూలన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ జాటోతు రవి, సిహెచ్ఓ బిచ్చునాయక్, డా.సమతరాణి, సూపర్ వైజర్ రామచంద్రు, లలిత, నర్సింహ్మారెడ్డి, నాగరాజు, వెంకటమ్మ, బాష నాయక్, ఆశా కార్యకర్తలు, అంగనివాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని మోతీరం తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెలగల రాజయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, సర్పంచ్ బిచ్చు నాయక్, నాయకులు రాజేష్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్

తిరుమలగిరి 24 ప్రభాతవార్త



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్‌లో భాగంగా వెలిశాల హైస్కూల్లో కిషోర బాలికలకు వ్యాసరచన పోటీలు పెట్టి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ గ్రామ సరర్పంచ్ ఆకుల వీరయ్య మాట్లాడుతూ చిరు ధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని ప్రతి ఒక్కరూ రోజువారి చిరు ధాన్యాలు అలవాటు చేసుకోవాలని సూచించారు. చిన్నతనం నుండి ప్రతి ఒక్కరూ చిరు ధాన్యాలు తినడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కైరునిష, ప్రదానోపాధ్యాయులు దస్తగిరి, పంచాయతీ కార్యదర్శి బీంజా, అంగనివాడి టీచర్స్ సురక్షిత, వీరమ్మ, ఎల్లమ్మ, బులి, ఝాన్సి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీ మండల స్థాయి పురస్కారం అందజేత

వలిగొండ ప్రభాతవార్త:




జాతీయ పంచాయతీ పురస్కారం 2022-23 సంవత్సరం మండల స్థాయిలో నాలుగు పంచాయతీ ప్రథమ శ్రేణి అవార్డ్ మండలంలోని గోపరాజుపల్లి గ్రా పంచాయతీకి లభించగా శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అవార్డ్ ప్రధాన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నూతి రమేష్ రకాజ్, నాలుగోవా ప్రథమ శ్రేణి అవార్డును ఆగ్రామ పంచాయతీ సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డికి అందించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. అన్ని విభాగాల్లో మొదటి స్థానంలో ఉండే విధంగా తమ గ్రామాన్ని ముందుకు తీసుకేళ్ల విధంగా అందుకు పంచాయతీ పాలక వర్గం, సిబ్బంది, ప్రజల సహకారం అంధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ బాతరాజు, ఉమ బాల నర్సింహ, కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మి, వార్డ్ మెంబర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపిపి


తిరుమలగిరి 24 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల పరిధిలోని చింతలకుంట తండా గ్రామపంచాయతీ కార్యా లయంలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ఎంపిపి నెమురు గొమ్ముల స్నేహలత శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. 18 సంవ త్సరాలు పైబడిన వారికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమున్న వారికి మందులు, అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దూపటి అంజలి, డాక్టర్ వందన, సిహెచ్ఓ బిచ్చు నాయక్, డా.సమతరాణి, పంచాయతీ కార్యదర్శి వట్టే సురేష్, సూపర్‌వైజర్ రామచంద్రు, లలిత, నర్సింహ్మారెడ్డి, నాగరాజు, వెంకటమ్మ, బాషనాయక్, ఆశా కార్యకర్తలు, అంగనివాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలంలో బీర్ల ఫౌండేషన్ సహకారంతో వాటర్ క్యాన్లు పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలంలోని పల్లెపహాడ్, మోతీరం తండా, బాబులనాయక్ తండా, పెద్దతండా, రుస్తాపూర్ గ్రామాల్లో బీర్ల ఫౌండేషన్ సహకారంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి గడపకు వాటర్ క్యాన్లు, ప్రతి గ్రామానికి వాటర్ ప్లాంట్లు అందజేయాలని లక్ష్యంగా ముందకు వెళ్తున్నామని తెలిఆపరు. కోరి తెచ్చుకున్న తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందని అనుకుంటే ఏ గ్రామంలో కూడా అభివృద్ధి జరగలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కటిస్తానని చెప్పిన కేసీఆర్ ఏ గ్రామంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మాణం చేయడం లేదన్నారు. ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వెలగల రాజయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ నాయక్, సర్పంచ్ బిచ్చు నాయక్, నాయకులు రాజేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు బిజెపిలో చేరిక

తిరుమలగిరి 24 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం నాడు బిజెపి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య సమక్షంలో పార్టీలో చేరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిజెపిలో చేరుతున్నామని తెలిపారు. బిజెపిలో చేరిన వారిలో వార్డు మెంబర్ వేల్పుల శ్రీనివాస్, రెడ్డిమల్ల వెంకటయ్య, కొట్లారి మహేష్, ఉప్పలయ్య, రమేష్, సతీష్, ప్రమీల, సోమయ్య, ఉమ, లక్ష్మి, యాదవరెడ్డి, రేణుక, భద్రమ్మ, పెద్ద రామస్వామి, చిన్న రామస్వామి మహిళలతో పాటు దాదాపు 300 మంది చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బంగారు స్వామి, దీనదయాల్, కొండ సోమయ్య, మూల వెంకట్‌రెడ్డి, హనుమంతు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసే శక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి




త్రిపురారం, మార్చి 24 ప్రభాతవార్త

తెలంగాణ అత్మగౌరవం కొరకు కోట్లాది సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఅర్ చేస్తున్న కృషికి అందరూ అండగా ఉండడంతో పాటు తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసే శక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో రాబోయే ఎన్నికలకు పార్టీలని సమాయత్తం పరిచే చర్యల్లో భాగంగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఅర్ అదేశాల మేరకు నిర్వహించే అత్మీయ సమ్మేళనం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని, అభివృద్ధిని అడ్డుకునేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తిపి కొట్టాలన్నారు. 35ఏళ్లలో ఎమ్మెల్యేగా, మంత్రిగా జానారెడ్డి నియోజకవర్గానికి చేసిన ఏమిలేదని, వరదకాలువతో నియోజకవర్గంలోని బీడుభూములను సాగులోకి తెచ్చిన ఘనత బిఅర్ఎస్‌దేనన్నారు. దివంగత ఎమ్మెల్యేలు గుండెబోయిన రాంమూర్తి యాదవ్, నోముల నర్సింహ్మయ్యల హయంలోనే నియోజకవర్గ అభివృద్ధికి బాటలు పడ్డాయన్నారు. గడిచిన రెండేళ్లలో 1500 కోట్లతో అభివృద్ధి చేశామని, మోడి బెదిరింపులకు సిబిఐ, ఈడి దాడులకు భయపడేది లేదన్నారు. ప్రజలు అభివృద్ధిని కొనసాగించేందుకు బిఅర్ఎస్ పార్టీని అశీర్వదించి తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, అందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మండలంలోని కంపసాగర్, లక్ష్మిపురం గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు నాయకులు, కార్యకర్తలు బిఅర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదారంగా అహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి , వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి , అప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజేందర్‌రెడ్డి, జడ్‌పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి , ఎంపిపి బొల్లం జయమ్మ, మార్కెట్‌కమిటి చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జువ్వాజి వెంకటేశ్వర్లుయాదవ్, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్, మండల పార్టీ అధ్యక్షులు రవినాయక్, నాయకులు రామచంద్రయ్య, జానయ్య, మడుపు వెంకటేశ్వర్లు, బ్రహ్మానందరెడ్డి , పామోజు వెంకటాచారి, పిఎసిఎస్ చైర్మన్లు గోపగాని విజయ్‌భాస్కర్, నాగేందర్‌రెడ్డి , పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మాధ ధనలక్ష్మి, యూత్ అధ్యక్షులు ధనావత్ రవి, ఎస్‌సి,ఎస్‌టి,మైనార్టీ సెల్ అధ్యక్షులు సైదులు, చందునాయక్, దసత్తగిరి, సర్పంచులు, కలగాని శ్రవణ్, అడవయ్య, రమేష్‌రెడ్డి, మట్టయ్యలతో పాటు పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

## హస్తినలో రైతు పోరాటాలు ముఖ్యమంత్రిని కదిలించాయి

నల్లగొండ టౌన్, మార్చి 24 ప్రభాతవార్త

రైతు రంగాన్ని పరిరక్షించేందుకే టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా రూపాంతరం చెందిందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. హస్తిన కేంద్రంగా జరుగుతున్న రైతాంగ పోరాటాలు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కదిలించాయన్నారు. ఏ పని మొదలు పెట్టినా దార్శనికత ఉంటుందని ఆయన తెలిపారు.




తెలంగాణ ఉద్యమం మొదలు పెట్టిన రోజున ప్రపంచంలో ఎవరూ పడనన్ని తిట్లు, చెప్పుకోలేని శాపనార్థాలు కెసిఆర్‌ను వెంటాడాయన్నారు. అయినా మొక్కవోని ధైర్యంతో తెలంగాణ సాధించిన పట్టు వదలని విక్రమార్కుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఆయన కొనియాడారు. అదే స్థైర్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ హస్తినకు బయలుదేరారని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని అన్ని వర్గాలు గుర్తించామన్నారు. నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు చైర్మన్‌గా మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం శుక్రవారం నల్లగొండలో నిర్వహించిన సహకార బంధువుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి జగదీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ మానవీయ కోణంలోనే సరిహద్దు రాష్ట్రాల్లో రైతాంగానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యుత్ సరఫరా నియంత్రణకు మోదీ సర్కార్ మోకాలడ్డుతున్నా తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. కుట్రలు, కుతంత్రాలను ఛేధించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దని ఆయన కొనియాడారు. వ్యవసాయ రంగంలో నల్లగొండ జిల్లా అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. కరువు జిల్లాగా ఘనతకెక్కిన నల్లగొండ జిల్లాలో నేడు వరి దిగుబడిలో రికార్డు సృష్టించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలే ఇందుకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి వెంటే నాడు ఉద్యమంలో 2014, 2018లో ముఖ్యమంత్రి కెసిఆర్ వెంట నడిచిన ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతాంగం రేపటి రోజున కూడా కెసిఆర్‌కు బాసటగా నిలుస్తారని ఆయన ఆకాంక్షించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్‌గా పదవీ భాధ్యతలు స్వీకరించి మూడు సంవత్సరాలు పూర్తి అయినందున జిల్లా కేంద్రంలో సహకార బంధువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, టెస్కాబ్ రాష్ట్ర అధ్యక్షుడు పొనుగోటి రవీందర్‌రావు, కార్పోరేషన్ చైర్మన్లు తిప్పని విజయసింహారెడ్డి, కంచర్ల రామకృష్ణారెడ్డి, దూదిమెట్ల బాలరాజు, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, నల్లగొండ - రంగారెడ్డి జిల్లా ఉత్పత్తిదారుల సమాఖ్య చైర్మన్ శ్రీకర్‌రెడ్డి, ఆప్కాబ్ మాజీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, మోతె సోమిరెడ్డి, పల్లా ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ ఉపాధిహామి, మన ఊరు మన బడిలను పరిశీలించిన అడీషనల్ కలెక్టర్ కుష్బూ గుప్తా

తిప్పర్తి, మార్చి 24, ప్రభాతవార్త :

మండలంలోని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నర్సరీ ఉపాధిహామీ మన ఊరు మన బడి వర్మికంపోస్టు జరుగుతున్న పనులను అడిషనల్ కలెక్టర్ కుష్బూ గుప్తా అనిశెట్టిపాలెం దుప్పలపల్లిలో నర్సరీ పరిశీలించి నర్సరీ పెంపకందారులకు సూచనలు చేశారు. చెరువులో ఉపాధి హామీ పనులు జరుగుతుండటంతో ఆ పనులను పరిశీలించారు. అనంతరం తిప్పర్తి మండల కేంద్రంలోని మన ఊరు మన బడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైమరీ పాఠశాలలో మన ఊరు మన బడి జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా వర్మి కంపోస్ట్ షెడ్డును పరిశీలించి చెత్తను వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ పబ్బత్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, ఏపి డి. బాలకృష్ణ, ఎంపిఓ నరసింహస్వామి, ఎంఈఓ అరుంధతి, ఏపిఓ శిరీష, ఎన్ఆర్ఈజిఎస్, ఏఈ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## వడగండ్ల వానతో అపార నష్టం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండలంలో కురిసిన అకాల వర్షాలు భారీ వడగండ్ల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం పరిధిలో వడగండ్ల వానకు గురైన వరి పొలాలను పశువుల పాకలను, మామిడి తోటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ .. వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.10వేలు సహాయక పునరావాస కార్యక్రమం కింద ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. మండలంలోని వడగండ్లు కురిసిన గ్రామాలలో పంటలు 100 శాతం నష్టపోయారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేస్తుంది తప్ప ఆపద సమయంలో రైతులకు ఎటువంటి సహాయం లేదని విమర్శించారు. పంట నష్టపరిహారం కౌలు రైతులకు కూడా వర్తింప చేయాలని, వ్యవసాయ అధికారులను ప్రభుత్వం ఆదేశించిందని అన్నారు. జిల్లాలోని ఆత్మకూర్, గుండాల, మోత్కూర్, అడ్డగూడూర్, మోటకొండూర్, రాజపేట మండలాల్లో సుమారు 25 వేల ఎకరాల్లో పంటలు నష్టానికి గురయ్యాయని ఆమె తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతుకు కేసీఆర్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఆమె వెంట ఆలేరు వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు, ఏవో ఎన్.శిల్ప, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్, రైతు సమన్వయ సమితి కో.ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, బాషబోయిన ఉప్పలయ్య, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, బీసు ధనలక్ష్మి, నాయకులు పంజాల వెంకటయ్యగౌడ్, గడ్డమీది రమేష్, నాయకులు, వ్యవసాయ సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

-

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
భువనగిరి, భువనగిరి టౌన్,
భువనగిరి రూరల్, భువనగిరి క్రైం, యాదాద్రి
26-03-2023 తేదీ ఉదయం 11.00 గం॥లకు
భువనగిరి వార్త కార్యాలయం నందు ఇంటర్వ్యూ
నిర్వహించ బడును ఆసక్తి కలవారు
హాజరు కాగలరు
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజనల్ మేనేజర్
సెల్ : 8008003364